ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com




సంపుటి-1 | సంచిక - 102 | శనివారం 10 జనవరి 2026 | పేజీలు - 10 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

## రాయచోటి అభివృద్ధికి కట్టుబడివున్నాం

### నారాలోకేష్‌తో మండిపల్లి భేటీ



**అమరావతి (తెలుగోడు), జనవరి 9 :**
రాయచోటి నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని విద్య, ఐటీ, స్కిల్ డెవలప్‌మెంట్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. రానున్న మూడేళ్లలో రాయచోటిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. శుక్రవారం మంత్రి నారా లోకేష్‌తో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల (మిగతా 2లో)

## అమరావతి రైతుల ఉసురు తీసారు

### ఐదేళ్లు కాలక్షేపాలతో కాలం గడిపిన జగన్
### మండిపడ్డ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**అమరావతి (తెలుగోడు), జనవరి 9 :**
ఐదేళ్లపాటు కాంట్రాక్టర్ల వద్ద కమిషన్లకే జగన్ కాలం వెళ్లదీశారని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మండిపడ్డారు. రాజధాని అమరావతిని నీరు (మిగతా 2లో)



## కోడి పందేలకు రంగం సిద్ధం

చట్ట విరుద్ధమని తెలిసప్పటికీ ప్రతిఏటా సంక్రాంతి సమీపించ గానే హైటెక్ రీతిలో కోడిపందేలు తెరపైకి రావడం విశేషం..

- గోదావరి జిల్లాలో మొదలైన సంక్రాతి శోభ.. హైటెక్ రీతిలో కోడిపందేలకు ఏర్పాట్లు..
- 9వ తేదీనుంచి 13 వతేదీ వరకు కోడి పందేలు..వీఐపీల రాకను దృష్టిలో పెట్టుకుని భద్రతాఏర్పాట్లు ..
- గ్యాలరీలు, విశ్రాంతిగదులు, పార్కింగ్ సదుపాయాలు..కోట్ల రూపాయల పందేలకు సర్వం సిద్ధం..

**విజయవాడ (తెలుగోడు), జనవరి 9 :**
సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నూజివీడు గన్నవరం సరిహద్దు ప్రాంతాల్లో భారీ స్థాయిలో కోడి పందేల నిర్వహణకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. దాదాపు 28 ఎకరాల విస్తీర్ణంలో హైటెక్ బరులను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఏర్పాట్లకు కోట్ల రూపాయల మేర ఖర్చు చేసినట్లు స్థానికంగా చర్చ సాగుతోంది.ఈ నెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిరంతరాయంగా కోడి పందేలు నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రణాళికలు రూపొందించినట్లు సమాచారం. ఇప్పటికే రాష్ట్రంలోని పలువురు ప్రముఖులకు కోడిపందాలను నిర్వహిస్తున్నట్టు, వారంతా తప్పనిసరిగా రావాలని ఆహ్వానపత్రికలు పంపినట్లు తెలుస్తోంది. కోళ్ళ పందేలు జరిగే ప్రాంతాల్లో అత్యంత రహస్యంగా ఏర్పాట్లు చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.వీఐపీల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని భద్రతా ఏర్పాట్లను కూడా భారీగా చేస్తున్నారు. నూజివీడు గన్నవరం సరిహద్దు ప్రాంతంలో ఏర్పాట్లు చేస్తున్న బరుల వద్ద సుమారు 80 మంది బౌన్సర్లను ప్రత్యేకంగా నియమించినట్లు సమాచారం. పందేలు జరిగే ప్రదేశాల్లో ప్రత్యేక గ్యాలరీలు, విశ్రాంతి గదులు, పార్కింగ్ సదుపాయాలతో పాటు ఆధునిక సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది.రోజువారీగా కోట్ల రూపాయల విలువైన పందేలు జరిగేలా ఏర్పాట్లు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. నిర్వాహకులు విజేతలకు భారీ బహుమతులు ప్రకటించడంతో ఈ పందేలపై పెద్ద ఎత్తున ఆసక్తి పెరుగుతోంది. ఒక్క ఏపీ నుంచే కాకుండా తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి (మిగతా 2లో)

### ఏపీ టెట్ పరీక్ష ఫలితాలు విడుదల

టెట్‌లో 97,560 మంది (39.27 శాతం) ఉత్తీర్ణత...

వివరాలు.. 2లో



## అన్నదాతల త్యాగం మరువలేం

'మీ భూమి - మీ హక్కు'... చేసి చూపించాం... రైతన్నలకు ఎప్పుడూ అన్యాయం జరగన్వీను.. సిఎం చంద్రబాబు

### ఎన్నికల్లో మాటిచ్చిన విధంగానే మీ భూమి.. మీ హక్కుగా రాజముద్రతో పాసుపుస్తకాలు

- కరోనా సమయంలో అన్నం పెట్టి ఆకలి తీర్చారు..
- మీ భూమి - మీ హక్కు' అని ఎన్నికల ప్రచారంలో చెప్పా..
- గతంలో జగన్ బొమ్మలు ముద్రించడంపై ఆగ్రహం..
- రాజముద్రతో రైతన్నలకు పట్టాదార్ పాస్ పుస్తకాలు..
- ఎవరైనా భూకబ్జా చేయాలంటే భయపడేలా చర్యలు ..
- రాయవరంలో రైతన్నలతో సిఎం చంద్రబాబు..

**కాకినాడ (తెలుగోడు), జనవరి 9 :**
కరోనా సమయంలోనూ రైతులు పనిచేసి అందరికీ అన్నం పెట్టారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాయవరంలో పర్యటించిన సీఎం చంద్రబాబు.. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతుల భూమి పత్రాలపై జగన్ ఫొటో ఎందుకు వేశారో అర్థం కాలేదన్నారు. గత ప్రభుత్వ నేతలవి ప్రమాదకరమైన ఆలోచనలని.. 'మీ భూమి - మీ హక్కు' అని ఎన్నికల ప్రచారంలోనే తాము చెప్పినట్లు గుర్తు చేశారు. రాజముద్ర వేసి పాస్‌బుక్‌లు ఇస్తామని హామీ ఇచ్చామని, దాన్ని ఇప్పుడు నెరవేర్చామని తెలిపారు. గ్రామసభలు ఏర్పాటు చేసి రైతులకు ఈనెల 11 వరకు పాస్‌బుక్‌లు ఇస్తున్నాం. ఒక్క రూపాయి అవినీతి లేకుండా చూడాలని అధికారులకు చెప్పా. ఎమ్మార్వోలు, ఆర్డీవోలు, మిగతా సిబ్బంది మనసుపెట్టి పనిచేయాలి. వచ్చే నెలలో మళ్లీ సర్వే చేసి పాస్‌బుక్‌లు ఇస్తాం అన్నారు. ఒక్కసారి ప్రింట్ అయ్యాయంటే ఇక జీరో మిస్టేక్స్ ఉండాలి. భూమికి సంబంధించి 29 అంశాలపై ఫిర్యాదులు వచ్చాయి. అన్నింటినీ పరిష్కరిస్తున్నాం. 22-ఏ భూములపై వచ్చిన సమస్యలన్నీ తొలగిస్తున్నాం. రైతుల భూరికార్డులన్నీ బ్లాక్‌చైన్‌లో భద్రంగా ఉంటాయి. ఎవరైనా భూకబ్జా చేయాలంటే భయపడేలా (మిగతా 2లో)

## మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

### అనుక్షణం వైద్యం రంగంలో ప్రతికూలతలు ఎదురైనా మెరుగైన సేవలందజేయాలి..

- ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి..
- నాణ్యమైన వైద్యసేవలు అందించడంలో రాజీ పడొద్దు..
- వైద్యారోగ్య శాఖ అధికారుల వర్క్‌షాపులో మంత్రి సత్యకుమార్....



**విజయవాడ (తెలుగోడు), జనవరి 9 :**
ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఏపీ వ్యాప్తంగా అన్ని ఆస్పత్రుల సూపరింటెండెంట్‌లు, బోధనాస్పత్రుల ప్రిన్సిపాళ్లతో మంత్రి.. ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక సూచనలు చేశారు. మెరుగైన ఆరోగ్య సేవలు, నాణ్యమైన వైద్య, విద్య అందించాలని దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో వైద్య రంగంలో ప్రతికూలతలు ఎదుర్కొంటూనే సేవలందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఓపీ, ఐపీ, ఇతర సేవలు గతంతో పోలిస్తే 12శాతం పెరిగాయని చెప్పుకొచ్చారు. రోగులు అధిక శాతం ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చేలా చేయగలిగామని వ్యాఖ్యానించారు. డాక్టర్లు, మందులు, సిబ్బంది అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. కింది స్థాయిలో 28శాతం అవినీతి ఉందని తెలుస్తోందన్నారు. పారిశుధ్యంలో ఇంకా మార్పు రావాల్సి ఉందని తెలిపారు. బోధనాస్పత్రుల్లో అనుమతించిన బెడ్లు 500 వరకూ ఉంటున్నాయని వివరించారు. ఆస్పత్రుల్లో రోగులకు సరిపడా మంచాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆస్పత్రుల్లో మార్పులు రావాల్సి ఉందని చెప్పుకొచ్చారు. వాట్సాప్ గవర్నెన్స్‌లో వైద్య సేవలు అందుబాటులోకి రావాల్సి ఉందని తెలిపారు. ఎబిహెచ్ఎ యాప్ ఐడీ జనరేట్ చేసేలా చూడాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. చాలాచోట్ల (మిగతా 2లో)

## శ్రీవారి ఆదాయం 41కోట్లు

- ప్రశాంతంగా ముగిసిన ఉత్తర ద్వార దర్శనం..
- దర్శనాలపై దాదాపు 93 శాతం భక్తులు సంతృప్తి ...
- స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 7.83 లక్షలు..
- మీడియా సమావేశంలో టిటిడి ఛైర్మన్, ఇవో...




**తిరుమల (తెలుగోడు), జనవరి 9 :**
వైకుంఠ ఏకాదశి సందర్భంగా డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించిన వైకుంఠ ద్వార దర్శనాలకు టీటీడీ చేసిన ఏర్పాట్లపై భక్తులు విశేష సంతృప్తి వ్యక్తం చేసినట్లు టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు తెలియజేశారు. వైకుంఠ ద్వార దర్శనాలు విజయవంతం కావడంతో ఆయన టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరిలతో కలిసి తిరుమలలోని అన్నమయ్య భవన్ లో శుక్రవారం ఉదయం మీడియా సమావేశం నిర్వహించారు.స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులందరూ కూడా టీటీడీ కల్పించిన సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఏఐ సహకారంతో ఎప్పటికప్పుడు భక్తుల రద్దీని పర్యవేక్షిస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా టోకెన్ లేని భక్తులకు కూడా వేగవంతంగా దర్శనం చేయించామని అన్నారు. వైకుంఠ ద్వార దర్శనాలపై దాదాపు 93 శాతం మంది భక్తులు సంతృప్తి చెందారని అన్నారు. ఈ పది రోజుల్లో స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 7.83 లక్షలు అన్నారు. గత వైకుంఠ ద్వార దర్శనాల్లో 6.83 లక్షల మంది దర్శించుకోగా ఈ ఏడాది లక్ష మంది భక్తులకు అదనంగా దర్శనాలు జరిగాయన్నారు. జనవరి 2వ తేది శుక్రవారం రోజు అయినప్పటికీ రికార్డు (మిగతా 2లో)

## లోకేష్.. హెరిటేజ్ ఆస్తులు అర్ధ రూపాయికి ఇస్తారా..!

### మీ ఆస్తులు హైవేల్లో.. ప్రజల ఆస్తులు నదీపరివాహక ప్రాంతాల్లోనా.. జగన్ వ్యాఖ్యలనూ వక్రీకరిస్తారా

- రూ 99కి కాదు..అర్ధరూపాయి కైనా భూములిస్తామనడం సిగ్గుచేటు..
- ప్రజల ఆస్తి కాబట్టి మదం ఎక్కి ఇస్తున్నారు..
- మీ ఆస్తులైతే అర్ధరూపాయికే ఇస్తారా...
- లోకేష్, చంద్రబాబులపై మండిపడ్డ పేర్ని నాని...




**విజయవాడ (తెలుగోడు), జనవరి 9 :**
ప్రజల ఆస్తిని దోచుకోవడానికి చంద్రబాబు, లోకేష్ విచ్చలవిడిగా బరి తెగించి ప్రవర్తిస్తున్నారు. నిన్న లోకేష్ 99 రూపాయలు కాదు.. అర్ధ రూపాయికైనా భూములు ఇస్తాననడం సిగ్గుచేటు. జనం ఆస్తి కాబట్టి మదం ఎక్కి మాట్లాడుతున్నారు.. హెరిటేజ్ ఆస్తులను అర్ధ రూపాయి, రూపాయికి ఇస్తారా?. లోపల ప్రోడక్ట్స్ పావలాకి ఇస్తారా?. ప్రజల సొమ్ము పంచుకొని తినేస్తారా?. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే పద్ధతిగా ఉంటుంది. వైఎస్ జగన్ మాటలను అసహ్యంగా వక్రీకరిస్తున్నారు. మీ సొమ్ము కాదు కాబట్టి జనం సొమ్ము కాబట్టి నదీ పరివాహక ప్రాంతాల్లో కడతారా?. మీ ఆస్తులు ఎక్కడైనా హైవేలపైనే ఎందుకు కడుతున్నారు. రెట్టింపు అయ్యేందుకా?. జనం సొమ్ము నదీ పరివాహక ప్రాంతాల్లో కట్టి తగలేసే బదులు విజయవాడ గుంటూరు మధ్య కడితే ప్రజలే నిర్మాణం చేసుకుంటారని జగన్ అన్నారు. దానిని కూడా వక్రీకరిస్తున్నారు. అమరావతిలో వర్షాలు రాగానే తుమ్మ చెట్లు తీసేయడం నీటిని తోడే దానికి వందకోట్లు ఖర్చు పెడుతున్నారు. వెయ్యి కోట్లతో మిషన్లు కొంటామంటున్నారు.. మరి దాని కోసం కోట్లు తగలేసే బదులు విజయవాడ గుంటూరు మార్గంలో నిర్మిస్తే (మిగతా 2లో)

## ప్రత్యర్థి పెద్ద నేరస్తుడు

రాష్ట్రంలో ఇప్పుడు పెద్ద నేరస్తుడు ఓ ప్రత్యర్థిగా తయారయ్యాడు అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఫైర్ అయ్యారు. బాబాయ్ హత్య వ్యవహారంలో వాస్తవాలను పక్కదారి పట్టించారని మండిపడ్డారు. ఈ మేరకు మీడియాతో మాట్లాడుతూ పలు అంశాలపై వ్యాఖ్యానించారు. శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి డిక్లరేషన్ కూడా ఇవ్వని వ్యక్తులు మద్యం బాటిళ్లను తిరుమల కొండపై వేసి అపవాదు వేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

### జగన్‌పై మండిపడ్డ సిఎం చంద్రబాబు

- సిఎం ఎక్కడ కూర్చుంటే అక్కడ రాజధాని అవుతుందా..
- అమరావతిని దెబ్బ తీసేందుకు విషప్రచారాలు...
- వరదల్లో ప్రాజెక్టులు ముంచేసి ధ్వసం చేశారు...
- జగన్‌కు బుద్ధి, జ్ఞానం లేదన్న చంద్రబాబు...



**అమరావతి (తెలుగోడు), జనవరి 9 :**
ముఖ్యమంత్రి ఎక్కడ ఉంటే అదే రాజధాని అని మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై చంద్రబాబు మండిపడ్డారు. బుద్ధి జ్ఞానం ఉండే వ్యక్తులు ఇలాంటి మాటలు మాట్లాడరని అన్నారు. మొన్నటివరకు మూడు రాజధానులు అన్నారని.. ఇప్పుడు రాజ్యాంగంలో ఎక్కడా రాజధాని పేరు లేదని అంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి ఎక్కడ కూర్చుంటే అదే రాజధాని అంటే ఇడుపులపాయ రాజధాని అవుతుందా? బెంగుళూరులో కూర్చుంటే అదే (మిగతా 2లో)

## పిఠాపురంలో ఈక రాలిపడినా అది పెద్ద వార్తే

### పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు ప్రారంభించిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్


- పిఠాపురంలో గొడవలు చేస్తామంటే ఏరిపారేస్తా..
- అవాస్తవాలు వైరల్ చేస్తే చూస్తూ ఊరుకోను..
- శాంతిభద్రతల విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించండి..
- పట్టణ పారిశుద్ధ్యంపై మున్సిపల్ సిబ్బంది శ్రద్ధ పెట్టాలి..
- సంక్రాంతి అందరి పండగగా జరుపుకోవాలని పవన్ కళ్యాణ్ పిలుపు...



**కాకినాడ (తెలుగోడు), జనవరి 9 :**
పిఠాపురంలో ఈక రాలిపడినా అది పెద్ద వార్త అయిపోతోందని, తాటాకు చప్పుళ్లను కూడా వైరల్ చేస్తోన్నారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పిఠాపురంలో కొబ్బరాకు, తాటాకు పడినా ఏదో జరిగిందని ప్రచారం చేస్తున్నారని అసహనం వ్యక్తంచేశారు. అవాస్తవాలను వైరల్ చేయడం మానుకోవాలని హితవు పలికారు. పిఠాపురంలో నిర్వహించిన 'పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.పులివెందులలో సొంత బాబాయ్‌ని చంపినా అది వార్త కాదు.. పిఠాపురంలో స్కూల్ పిల్లలు కొట్టుకున్నా అది పెద్ద వార్త అవుతుంది. పిఠాపురం వచ్చి (మిగతా 2లో)

# మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

(మొదటి పేజీ (తరువాయి)



ఎఫ్ఎంఓలు లేకపోవడం ప్రధాన అంశంగా కనిపిస్తోందని అన్నారు. సూపరింటెండెంట్‌లు, అడ్మినిస్ట్రేషన్ మధ్యలో సరైన కోఆర్డినేషన్ ఉండట్లేదని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. అనంతపురంలోని ఆస్పత్రుల్లో చాలా అంశాల్లో లోపాలు తన దృష్టికి వస్తుంటాయని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో సూపరింటెండెంట్‌లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రిడిక్టివ్, ప్రివెంటివ్ వెల్‌నెస్ వైపు ప్రభుత్వ వైద్యులు అందరూ ఆలోచించాలని కోరారు. ఆరు నెలలు సెకండరీ ఆస్పత్రుల్లో, ఆరు నెలలు బోధన ఆసుపత్రుల్లో పని చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సొంతూళ్లలో పని చేయాలని చూసేవారు అటెండెన్స్ తప్పించుకోవాలని చూస్తున్నారని అన్నారు. కొత్త బోధనాస్పత్రులకు ఇంకా నిర్మాణమే మొదలవలేదని చెప్పుకొచ్చారు. ÷ఎఐఓ÷ని సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీగా చేయాలంటే రూ.1000 కోట్లు కావాలని అన్నారు. గత జగన్ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు ఏమీ చేయలేదని.. ఇవాళ అన్నీ కావాలంటే కొంత సమయం పడుతుందని తెలిపారు. 2047 నాటికి వికసిత భారత్ సాధించాలంటే ప్రధాన భూమిక డాక్టర్లదేనని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. మూడు నెలల్లో ఆస్పత్రుల పరిస్థితి మారాల్సి ఉందని ఏపీ వైద్య ఆరోగ్య శాఖ సెక్రెటరీ సౌరభ్ గౌర్ సూచించారు. ఆరు నెలల్లో అత్యుత్తమ ఆస్పత్రులుగా మారాలని పేర్కొన్నారు. సంజీవనిలో పౌరులకు ఇచ్చే సేవలు తెలియాలని చెప్పుకొచ్చారు. అన్ని ప్రభుత్వ ఆస్పత్రులకు లక్షకు పైగా రోగులు వస్తారని అన్నారు. ఆక్సిజన్ సప్లై, ఇతర సదుపాయాలు ప్రైవేటు సెక్టార్ నుంచి వినియోగిస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ విషయంలోనూ ప్రైవేటు ఆస్పత్రులు పని చేస్తున్నాయని వివరించారు. ఏపీ వ్యాప్తంగా మొత్తం ఆస్పత్రుల్లో ఇప్పటి వరకూ.. 144శాతం ఔట్ పేషెంట్ సేవలు అందించామని చెప్పారు. ఈ నెలాఖరులోగా అన్ని రకాల స్థాయిల్లోని ఉద్యోగులకు ప్రొమోషన్లు కల్పిస్తామని చెప్పుకొచ్చారు. 140శాతం సర్జరీలు మన ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగాయని వివరించారు. పిల్లల డెలివరీలు అన్ని ఆస్పత్రుల్లో పెంచాల్సి ఉందని తెలిపారు. ఎబిహెచ్ఎ యాప్ పూర్తి స్థాయిలో డౌన్ లోడ్ అయ్యేలా చూడాలని సూచించారు. ఇప్పటి వరకూ 96శాతం మంది యాప్‌ను డౌన్‌లోడ్ చేశారని వెల్లడించారు. మరమ్మతులు చేయాల్సిన పరికరాలను వెంటనే చేయించాలని చెప్పుకొచ్చారు. నెల రోజుల్లో అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని అన్నారు. పారిశుధ్యం, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్, వీల్ చైర్లు, స్ట్రెచర్లు, పడకలు.. అన్నీ మారాలని సౌరభ్ గౌర్ సూచించారు.

# శ్రీవారి ఆదాయం 41 కోట్లు

(మొదటి పేజీ (తరువాయి)



స్థాయిలో 83 వేల మంది భక్తులకు దర్శనం కల్పించామని అన్నారు. జనవరి 3వ తేది శనివారం అత్యధికంగా దాదాపు 89 వేల మందికి దర్శనం జరిగిందన్నారు. అందుబాటులో ఉన్న 182 గంటల దర్శన సమయంలో 164 గంటల సమయం సామాన్య భక్తులకు కేటాయించడంతో సామాన్య భక్తుల్లో ఆనందం కలిగిందన్నారు. పది రోజుల్లో శ్రీవారి హుండీ ఆదాయం రూ.41.14 కోట్లుగా తెలిపారు. భక్తులకు విక్రయించిన శ్రీవారి లడ్డూల సంఖ్య 44 లక్షలు అన్నారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది 10 లక్షల లడ్డూలు అదనంగా విక్రయం జరిగిందన్నారు. దాదాపు 2400 మంది పోలీసులు, 1150 మంది విజిలెన్స్ సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని అన్నారు. వివిధ విభాగాల సమన్వయంతో ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు భక్తుల రద్దీని ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నట్లు వారు వెల్లడించారు. తిరుమల, తిరుపతిలో 5 భాషల్లో భక్తులకు అర్థమయ్యేలా 400 ప్రచార బోర్డులు ఏర్పాటు. రేడియో బ్రాడ్ కాస్టింగ్ ద్వారా 5 భాషల్లో వైకుంఠ ద్వార దర్శనాలపై అవగాహన కల్పించామని అన్నారు. తిరుమలలో విద్యుత్ దీపాలంకరణపై భక్తులు విశేష ప్రశంస వచ్చిందన్నారు. తిరుమలలో టీటీడీ విజిలెన్స్, పోలీసులు సమన్వయంతో భక్తులకు ఇబ్బంది కలగకుండా బ్యారికేడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తిరుమలలో నీటి కొరత లేకుండా నిరంతరాయం భక్తులకు నీటి సరఫరా చేశామని అన్నారు. ఈ పది రోజుల్లో 33 లక్షల మంది భక్తులకు అన్న ప్రసాదాల పంపిణీ జరిగిందన్నారు. గత వైకుంఠ ద్వార దర్శనాలతో పోల్చితే ఈసారి 9.29 లక్షల మంది భక్తులకు అదనంగా అన్న ప్రసాదాలు పంపిణీ చేశామని అన్నారు. తొలి మూడు రోజులు టోకెన్ కలిగిన భక్తులకే దర్శనం కల్పించడం జరిగిందన్నారు. దర్శన క్యూ లైన్లు, రోడ్లు, మరుగుదొడ్ల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా పారిశుద్ధ్య సిబ్బంది ద్వారా ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ పరిశుభ్రతకు పెద్దపీట వేశామన్నారు. ఈ సందర్భంగా టీటీడీ యంత్రాంగంతో సమన్వయం చేసుకుని చక్కటి సేవలు అందించిన పోలీస్ యంత్రాంగం, జిల్లా యంత్రాంగం, ఏపీఎస్ ఆర్టీసీ, శ్రీవారి సేవకులు, ఇతర విభాగాలు, మీడియా ప్రతినిధులకు చైర్మన్ ధన్యవాదాలు తెలియజేశారు. టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ తిరుమలలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న టీటీడీ అనుబంధ ఆలయాల్లో కూడా గతంలో కంటే అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారని చెప్పారు. గత వైకుంఠ ఏకాదశి రోజు 7 లక్షలకు పైగా దర్శించుకుంటే ఈసారి 12 లక్షలకు పైగా భక్తులు దర్శించుకున్నారని తెలిపారు. టీటీడీ భక్తుల కోసం చేస్తున్న సౌకర్యాలను చూసి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తున్నారని చెప్పారు. అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి మాట్లాడుతూ వివిధ విభాగాల మధ్య సమన్వయంతో సమయాన్ని సరైన విధంగా వినియోగించుకోవడంతో అనుకున్న దానికన్నా అదనంగా దర్శన సమయం సమకూరడంతో మరింత మంది భక్తులకు సౌకర్యవంతంగా దర్శనం చేయించేందుకు అవకాశం ఏర్పడిందని తెలిపారు. ఈ సమావేశంలో టీటీడీ బోర్డు సభ్యులు నరేష్, శాంతారామ్, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.


# పిఠాపురంలో ఈక రాలిపడినా అది పెద్ద వార్తే

(మొదటి పేజీ (తరువాయి)



గొడవలు చేద్దామనుకుంటే ఇక్కడ కూర్చొని ఏరివేస్తాను. గత ప్రభుత్వంలో బూతులు తిట్టడం, కేసులు పెట్టడం చేశారు. పిఠాపురంలో మళ్లీ అలాంటివి తెచ్చే ప్రయత్నం జరుగుతోంది. శాంతి భద్రతల విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలి. నా మాటలు మెత్తగా.. చేతలు గట్టిగా ఉంటాయి. నన్ను అన్నా.. పార్టీని అన్నా భరిస్తా. ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే వారిని మాత్రం క్షమించనని ఘాటుగా హెచ్చరించారు. అంతకుముందు పలు స్టాళ్లను మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్‌తో కలిసి ఆయన సందర్శించారు. పిఠాపురం సంక్రాంతి ఉత్సవాలకు చిరునామా కావాలన్నారు ఈ పండుగ అన్ని మతాలు జరుపుకొనే స్థాయికి ఎదగాలి. తెలంగాణకు ఆంధ్రా ప్రాంత ప్రజల ప్రేమను తీసుకెళ్లాలి. అక్కడి సోదరీమణులను సంక్రాంతికి ఆహ్వానించి.. వారికి గోదావరి జిల్లాల ఆతిథ్యాన్ని రుచి చూపాలి. సంక్రాంతి అంటే కోడిపందేలు, జూదాలు మాత్రమే కాదు. ఈ సరదాలను నేను కాదనడం లేదు.. చేసేవాళ్లు చేసుకోండి. కానీ వాటికే పరిమితం కాకూడదన్నారు. పిఠాపురం.. దేశానికి చాలా కీలకమైన శక్తిపీఠం. శ్రీపాద శ్రీవల్లభుడు వెలసిన నేల ఇది. ఇక్కడి నుంచి నేను పోటీ చేయడం భగవంతుడి సంకల్పం. పిఠాపురం అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాం. నన్ను బలోపేతం చేస్తే మరింతగా పనిచేస్తా. అధికారం ఉన్నా లేకపోయినా ఆఖరిశ్వాస వరకు ఇక్కడి ప్రజల కోసం పనిచేస్తాను. సీఎం చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి చాలా అవసరం. కూటమి నేతలు పొత్తులను బలహీనం చేసే ప్రయత్నం చేయొద్దు. ప్రజలను ఎలా కాపాడాలి అనే అంశంపై నాకు, చంద్రబాబుకు పూర్తి అవగాహన ఉందని పవన్ అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. తన సొంత నియోజకవర్గం కాకినాడ జిల్లా పిఠాపురంలో పర్యటిస్తున్నారు.. అయితే, స్థానిక అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు పవన్.. పిఠాపురం మున్సిపల్ కమిషనర్‌తో పాటు డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, పిఠాపురం కమిషనర్ వ్యవహారశైలిని ఆయన తప్పుబట్టారు. కాలనీల్లో పేరుకుపోయిన చెత్త, అపరిశుభ్ర పరిస్థితులను చూసి పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీలు ఇంత చెత్తగా ఉంటే అక్కడి ప్రజల జీవన ప్రమాణాలు ఎలా ఉంటాయి? నేను అయితే ఇలాంటి చోట ఒక్క రోజు కూడా ఉండలేను. అసలు నేను చీపురు పట్టి రోడ్లు తుడవాలా? అంటూ అధికారులను నిలదీశారు. ఇక, పిఠాపురంలో పారిశుధ్య నిర్వహణ విఫలమవుతున్న నేపథ్యంలో.. 'గుడ్ మార్నింగ్ పిఠాపురం' కార్యక్రమాన్ని కూడా తానే స్వయంగా నిర్వహించాలా? అని పవన్ తీవ్రంగా ప్రశ్నించారు. ప్రజలకు కనీస సదుపాయాలు అందించడంలో మున్సిపల్ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. పిఠాపురం అభివృద్ధి కోసం పాడా పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ప్రకటించినా, దాని అమలు విషయంలో వేగం లేకపోతే ప్రయోజనం ఏముంటుందని ప్రశ్నించారు. అవసరమైతే రాజకీయ-పరమైన అడ్మినిస్ట్రేషన్ నిర్ణయాలు తీసుకోలేరా? అభివృద్ధి కోసం ప్రభుత్వం గట్టి అడుగులు వేయొద్దా? అని అధికార పార్టీ నేతలను, యంత్రాంగాన్ని నిలదీశారు. కాలనీల్లో నడుచుకుంటూ సమస్యలు తెలుసుకున్నారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. కేవలం సమీక్షలకే పరిమితం కాకుండా, పవన్ కల్యాణ్ పిఠాపురం కాలనీల్లో నడుచుకుంటూ వెళ్లి స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, చెత్త నిర్వహణ, మౌలిక వసతుల కొరతపై ప్రజలు చెప్పిన అంశాలను ఆయన నోట్ చేసుకున్నారు. అయితే, పిఠాపురం పారిశుధ్య వ్యవస్థను వెంటనే మెరుగుపర్చాలని, అధికార యంత్రాంగం ప్రజల అవసరాలకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. నిర్లక్ష్యం కొనసాగితే ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు.

# అన్నదాతల త్యాగం మరువలేం




(మొదటి పేజీ (తరువాయి)

చర్యలు తీసుకుంటాం. చిన్న చిన్న భూతగాదాలు పెట్టుకోవద్దని ప్రజలందరినీ కోరుతున్నా. కుటుంబసభ్యులు, బంధువులతో వివాదాలు వద్దు. గొడవలు పడి కోర్టులకు వెళ్తే జీవితమంతా ఖర్చయిపోతుంద సీఎం చంద్రబాబు తెలిపారు. అయితే పాసు పుస్తకాల పంపిణీలో నిర్లక్ష్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. ఈ వ్యవహారానికి సంబంధించి అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పాసు పుస్తకాలు తీసుకున్న రైతులంతా సభకు రాకపోవటంపై కలెక్టర్, రెవెన్యూశాఖ అధికారులపై సీఎం మండిపడ్డారు. ఎంపీ, ఎమ్మెల్యేలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఇటువంటి ఘటనలు పునరావృతమైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీలో పారదర్శకత ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'మీ భూమి మీద హక్కు' ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'మీ భూమి - మీ హక్కు'... చేసి చూపించామన్నారు. రైతులకు ఎప్పుడూ అన్యాయం జరగకూడదని అన్నారు. కరోనా సమయంలోనూ పనిచేసి రైతులు అందరికీ అన్నం పెట్టారని గుర్తుచేశారు. ఏపీలో 6,680 ఎకరాల్లో రీ సర్వే చేశామని.. 22.30 లక్షల పాస్ పుస్తకాలు సిద్ధం చేశామని చెప్పారు. గతంలో పట్టాదారు పాసు పుస్తకాలకు జగన్ ఫొటో పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. కూటమి అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని తెలిపారు. ఈ పట్టాదారు పాసు పుస్తకాన్ని ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని తెలిపారు. ఎవరైనా ట్యాంపరింగ్ చేస్తే గుర్తించి శిక్షించే పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

### గతేడాది మోడీ, ట్రంప్‌ల మధ్య

# 8సార్లు ఫోన్ కాల్స్

## వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ కామెంట్‌పై రణ్‌దీప్ జైస్వాల్..


**న్యూఢిల్లీ (తెలుగోడు), జనవరి 9 :**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు భారత ప్రధాని మోదీ ఫోన్ చేయకపోవడంతో వాణిజ్య ఒప్పందం కుదరలేదంటూ అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ తాజాగా చేసిన కామెంట్స్ ప్రస్తుతం కలకలం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ శాఖ కీలక ప్రకటన చేసింది. గతేడాది మోదీ, ట్రంప్ 8 సార్లు మాట్లాడుకున్నారని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ శుక్రవారం తెలిపారు. ఆ కామెంట్స్ మా దృష్టికి వచ్చాయి. గతేడాది ఫిబ్రవరి 13 నుంచి భారత్, అమెరికా దేశాలు వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు కృషి చేస్తున్నాయి. నాటి నుంచీ ఇరు దేశాల బృందాలు పలుమార్లు చర్చలు జరిపాయి. పరస్పర ఆమోదయోగ్యమైన ఒప్పందం కోసం ప్రయత్నిస్తు న్నాయి. చాలా సందర్భాల్లో ఒప్పందంపై చర్చలు తుది వరకూ వెళ్లాయి. అయితే, ఈ చర్చలపై వస్తున్న వార్తలు పూర్తిగా వాస్తవం కాదు' అని రణ్‌ధీర్ జైస్వాల్ మీడియా సమావేశంలో అన్నారు. గతేడాది ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ ఏకంగా 8 సార్లు మాట్లాడుకున్నారని చెప్పారు. ఇరు దేశాల భాగస్వామ్యానికి సంబంధించి వివిధ అంశాలు వారి మధ్య చర్చకు వచ్చాయని తెలిపారు. భారత్, అమెరికా దేశాలకు ఆమోదయోగ్యమైన వాణిజ్య ఒప్పందం కోసం తాము కట్టుబడి ఉన్నామని విదేశాంగ శాఖ ప్రతినిధి తెలిపారు. ఇరు దేశాధినేతల మధ్య పరస్పర గౌరవంతో కూడిన స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని కూడా చెప్పారు. ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్‌నకు కాల్ చేయకపోవడంతో భారత్, అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదరలేదని అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ పేర్కొన్న విషయం తెలిసిందే. ఓ పాడ్ కాస్ట్‌లో గురువారం ఆయన ఈ కామెంట్స్ చేశారు. 'ఒప్పందం దాదాపుగా ఓ కొలిక్కి వచ్చింది. చివర్లో ప్రధాని మోదీ, ట్రంప్‌నకు కాల్ చేయాల్సి ఉంది. ఇది భారత ప్రభుత్వానికి రుచించలేదు. చివరకు ప్రధాని మోదీ కాల్ చేయలేదు' అని లుట్నిక్ కామెంట్ చేశారు.

# సంక్రాంతి అంటే చాలా ఇష్టం

## సంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకోవాలి
## పండగల విశిష్టతను బాగా చాటాలి
## ఇందిర పుణ్యమా అని రాజకీయాల్లోకి వచ్చా
## విశాఖ సంక్రాంతి సంబరాల్లో వెంకయ్యనాయుడు



**విశాఖపట్నం (తెలుగోడు), జనవరి 9 :**

భారతీయ సంస్కృతిని కాపాడుకోవాలని.. భారతీయ వంటలు అందరూ తినాలని దేశ ప్రజలకు మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. మన పండగల విశిష్టతను చాటాలన్నారు. సంక్రాంతి పండగ అంటే తనకు చాలా ఇష్టమన్నారు. విశాఖపట్నంపై తనకు ఎంతో ప్రేమ ఉందని చెప్పారు. శుక్రవారం విశాఖపట్నంలో జరిగిన సంక్రాంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. తాను ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థినని గుర్తు చేసుకున్నారు. ఇక్కడ జరుగుతున్న సంక్రాంతి సంబరాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని చెప్పారు. తెలుగు రైతుల పండగ సంక్రాంతి.. తెలుగు వారి లోగిళ్లలో ఇది పెద్ద పండగని వెంకయ్యనాయుడు అభివర్ణించారు. ఫల సాయాన్ని అందించే వ్యవసాయాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదని ప్రజలకు ఆయన హితవు పలికారు. అలాగే జన్మనిచ్చిన తల్లిదండ్రులను, విద్య నేర్పిన గురువులను, మాతృభాషను మర్చిపోకూడదని చెప్పారు. ప్రజలకు అర్థమయ్యే భాషలో పరిపాలన చేయాలంటూ ప్రభుత్వాలకు ఆయన సూచించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను పిల్లలకు నేర్పించాలంటూ ఈ సందర్భంగా తల్లిదండ్రులకు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు కీలక సూచన చేశారు. విద్యార్థి దశలో ఎన్నో పోరాటాలు చేశానని.. జైలుకు సైతం వెళ్లానని చెప్పారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఆమె కారణంగానే తాను రాజకీయాల్లోకి వచ్చానని వివరించారు. స్వతంత్ర భారతదేశంలో ఆత్మ నిర్భర భారత్ కోసం అందరూ కృషి చేయాలని వెంకయ్యనాయుడు ఆకాంక్షించారు. ప్రపంచంలో నాలుగో వంతు జీడీపీ భారతదేశానిదేనని పేర్కొన్నారు. పశు సంపద ఎంత బాగుంటే జాతీయ సంపద కూడా అంత బాగుంటుందన్నారు. ఆత్మ నిర్భర భారత్ ముందు.. ఎవరు ఎన్ని సుంకాలు వేసినా ప్రభావం ఉండదని స్పష్టం చేశారు. అందుకే ఆత్మ నిర్భర భారత్ అని ప్రధాని నరేంద్ర మోదీ అంటున్నారని వివరించారు. తాను రైతు బిడ్డగా పుట్టానని.. అందుకే రైతులు అంటే తనకు చాలా అభిమానమన్నారు.

# కోడి పందేలకు రంగం సిద్ధం

(మొదటి పేజీ (తరువాయి)

కూడా పందేల్లో విజయం సాధించిన వారికి బ్రెజా, థర్ వంటి కార్లను బహుమతులుగా ప్రకటించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, కోడి పందేలు చట్ట విరుద్ధమని ఇప్పటికే పలుమార్లు అధికార యంత్రాంగం స్పష్టం చేసింది. అయినప్పటికీ ప్రతి ఏటా సంక్రాంతి సమీపించగానే ఈ తరహా కార్యక్రమాలు తెరపైకి రావడం గమనార్హం. ఈ వ్యవహారంపై పోలీసులు, రెవెన్యూ అధికారులు ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. పందేలు జరగకుండా చర్యలు తీసుకుంటారా, లేక పర్యవేక్షణతో పరిమితం అవుతారా అన్నది వేచి చూడాల్సి ఉంది.

# రాయచోటి అభివృద్ధికి కట్టుబడి వున్నాం

(మొదటి పేజీ (తరువాయి)

శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సందర్భంగా రాయచోటి నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ఇద్దరు మంత్రులు విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా విద్య, ఐటీ, స్కిల్ డెవలప్‌మెంట్ రంగాల్లో రాయచోటికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి లోకేష్ తెలిపారు. రాయచోటిలో విద్యా సంస్థలు, ఐటీ కాలేజీలు, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల స్థాపనకు అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల అమలులో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు సంబంధిత శాఖల నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. రాయచోటిని భవిష్యత్తులో విద్య, ఉపాధి అవకాశాలకు కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

# రైతుల ఉసురు తీసారు

(మొదటి పేజీ (తరువాయి)

గార్చినందుకు ఆ గ్రామాల ప్రజలు ఇప్పటికీ జగన్ను ఛీకొడుతున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. ఈ మేరకు వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై మంత్రి మరోసారి మండిపడ్డారు. జగన్ శైలి పైనేమో మృదుత్వంగా.. లోపల మాత్రం కర్కషత్వంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. ప్రజలు జగన్ను తిరస్కరిస్తే దానికి ప్రజలే తప్పుచేశారనడం ఆయన అవివేకానికి నిదర్శనమని ఆనం అన్నారు. గంజాయి బ్యాచ్‌ను ప్రోత్సహించి జగన్ యువశక్తిని నిర్వీర్యం చేశారు. తన ఉనికిని కాపాడుకునేందుకు రాష్ట్రానికి అంతా మంచే చేశానంటున్నాడు. కుప్పంలోని హంద్రీ-నీవా కాలువలో ఆర్టిఫీషియల్ నీరు పారించిన ఘనుడు జగన్. తన హయాంలో అమాయకులను వాడుకుని వారి జీవితాలను నాశనం చేశాడు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకొస్తుంటే.. వైసీపీ జీర్ణించుకోలేకపోతోంది. విధ్వంసం చేయడం, అరాచకాలు సృష్టించడం వైసీపీ సిద్ధాంతం. ప్రాజెక్టులు పూర్తిచేసి ప్రతి ఎకరాకు నీరివ్వాలనే తపన, తాపత్రయం చంద్రబాబు ప్రభుత్వానిది' అని ఆనం చెప్పుకొచ్చారు. రాష్ట్రం.. జగన్ హయాంలో కరవు కాటకాలతో ఉంటే, చంద్రబాబు హయాంలో సస్యశ్యామలంగా ఉంటుందని వైసీపీ పాలనాతీరుపై దుమ్మెత్తిపోశారు.

# హెరిటేజ్ ఆస్తులు అర్ధరూపాయికి ఇస్తారా

(మొదటి పేజీ (తరువాయి)

బావుంటుందని జగన్ అన్నారు. జగన్ మాట్లాడితే టీడీపీ నేతలు నోరు తెరుస్తారా?. చంద్రబాబు, లోకేష్, మంత్రులు అబద్ధాలు మాట్లాడితే నోరు మెదపరా?. ప్రజలే వాతలు పెట్టే రోజు ప్రభుత్వానికి దగ్గరలో ఉంది' అంటూ వ్యాఖ్యలు చేశారు.

# ఎపి టెట్ ఫలితాలు విడుదల

**అమరావతి (తెలుగోడు), జనవరి 9 :**

ఏపీలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. గతేడాది డిసెంబర్ 10 నుంచి 21 వరకు జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీక్షకు 2,71,692 మంది దరఖాస్తు చేసుకోగా.. 2,48,427 మంది హాజరైనట్లు ఏపీ టెట్ కన్వీనర్ వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ పరీక్షకు సంబంధించి ముందుగా ప్రాథమిక కీ విడుదల చేశారు. అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత తుదిఫలితాలు వెల్లడించినట్లు కన్వీనర్ పేర్కొన్నారు. టెట్‌లో 97,560 మంది (39.27 శాతం) ఉత్తీర్ణులు అయ్యారు. ఈ పరీక్షకు 31,886 మంది ఇన్ సర్వీసు ఉపాధ్యాయులు హాజరుకాగా.. వారిలో 47.82 శాతం(15,239) మంది ఉపాధ్యాయులు ఉత్తీర్ణులయ్యారు. టెట్ పరీక్ష ఫలితాలను 9552300009 వాట్సప్ నెంబర్ ద్వారా కూడా తెలుసుకోవచ్చని టెట్ కన్వీనర్ ఓ ప్రకటనలో తెలిపారు.

# ప్రత్యర్థి పెద్ద నేరస్తుడు

(మొదటి పేజీ (తరువాయి)

రాజధాని అవుతుందా అని ప్రశ్నించారు. అమరావతిని దెబ్బతీసేందుకే ఇలాంటి విష ప్రచారాలు చేస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చాదస్తం ఏంటో అర్థం కావడం లేదని.. అమరావతి నది పక్కన ఉందని అంటున్నారన్నారు. ఢిల్లీ, లండన్, చెన్నై, ముంబై ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. కనీసం ఇంగిత జ్ఞానం లేనివాళ్లు ఇలా మాట్లాడితే ఏం రాజకీయాలు చేయాలని చెప్పారు. 2027 మార్చిలోగా పోలవరం పూర్తి.. అలానే గత పాలకులు వరదల్లో ప్రాజెక్టులు ముంచేసి ధ్వంసం చేశారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. 2027 మార్చిలోగా పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని తెలిపారు. ఏటా 3 వేల టీఎంసీల నీళ్లు సముద్రం పాలవుతున్నాయని.. ఇందులో 200 టీఎంసీలు వాడుకుంటే వచ్చే నష్టం ఏమీ లేదన్నారు. ధవళేశ్వరం బ్యారేజీ కట్టిన కాటన్ మహాశయుడ్ని ఇప్పటికీ ఆరాధిస్తున్నామని.. మన దేశం కాకపోయినా మనకు మంచిచేసిన వారిని గుర్తుంచుకోవటం మన సంప్రదాయం అంటూ చెప్పుకొచ్చారు. పోలవరాన్ని ఒక యజ్ఞంగా భావించి ప్రాజెక్టును పూర్తి చేస్తున్నామని అన్నారు..

# టిటిడి పాలకమండలికి రాజీనామా

**అమరావతి (తెలుగోడు), జనవరి 7 :**

తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ పాలకమండలి సభ్యత్వానికి జంగా కృష్ణమూర్తి రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం తన రాజీనామా లేఖను సీఎం చంద్రబాబు నాయుడుకి పంపారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలంటూ ఆ లేఖలో సీఎం చంద్రబాబుకు జంగా కృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు. ఈ పదవికి రాజీనామా చేయడానికి గల కారణాలను ఆ లేఖలో జంగా వివరించినట్లు తెలుస్తోంది. తంలో తనకు కేటాయించిన బాలాజీనగర్‌లో ప్లాట్ నెంబర్ 2 నేటికీ ఖాళీగానే ఉందని.. దీనిని తనకు కేటాయించాలంటూ ప్రభుత్వాన్ని కోరారని సమాచారం. దీనిని టీటీడీ బోర్డుకు ప్రభుత్వం పంపడంతో.. ఆమోదముద్ర పడినట్లు తెలుస్తోంది. అయితే గురువారం జరిగిన కేబినెట్ భేటీలో ఈ భూ కేటాయింపును రద్దు చేసినట్లు సమాచారం. దాంతో ఆయన టీటీడీ సభ్యత్వ పదవికి రాజీనామా చేశారనే ప్రచారం సాగుతోంది.



జాతీయ రహదారి భద్రత మహోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

## జాతీయ రహదారి భద్రతపై అవగాహన

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 9 :**
తాడిపత్రి నియోజకవర్గం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా రహదారి భద్రతపై తాడిపత్రి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు రాజగోపాల్, శ్రీనివాసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్లకు రహదారి భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు మద్యం సేవించి వాహనం నడపకూడదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వేగ పరిమితిని తప్పనిసరిగా పాటించాలని, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, రహదారి భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించి, అమూల్యమైన మానవ ప్రాణాలను కాపాడవచ్చని పలు అంశాలపై సూచనలు అందజేశారు.


ఆత్మకూరు హైస్కూలు విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ నరసింహారెడ్డి

## టెన్త్ విద్యార్థులు సెలవులు వృధా చేయవద్దు

**ఎంపీడీవో లక్ష్మీనరసింహ.. ఎంఈఓ నరసింహారెడ్డి..**

**ఆత్మకూరు (తెలుగోడు), జనవరి 9 :**
సెలవు రోజుల్లో పదవ తరగతి విద్యార్థులు కాలాన్ని వృధా చేయకుండా ప్రణాళిక ప్రకారం చదవాలని ఎంపీడీవో లక్ష్మీనరసింహ, ఎంఈఓ నరసింహారెడ్డి విద్యార్థులకు సూచించారు. సెలవు రోజులలో ఉపాధ్యాయులిచ్చిన హోంవర్క్ తప్పక పూర్తి చేయాలన్నారు. ఈ సెలవు రోజులలో ఏ అంశాలలో ఏ సబ్జెక్టులలో ఇబ్బంది పడుతున్నారో వాటి మీద శ్రద్ధ పెట్టి చదివి పూర్తి పట్టు సాధించాలన్నారు. నూటికి నూరు శాతం మార్కులు తెచ్చుకోవడానికి ఇప్పటినుండి క్రమబద్ధంగా చదువుకుని నేర్చుకుని పట్టు సాధించాలని కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. కేజీబీవీ విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి పిల్లలు సెలవుల్లో ఎటువంటి ఇతర వ్యాపకాలు పెట్టుకోకుండా వారికి చదువుకునేటువంటి వాతావరణం కల్పించాలన్నారు. పిల్లలు మంచి మార్కులు సాధించడానికి తల్లిదండ్రులు తప్పక కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ బొమ్మయ్య, కేజీబీవీ ఎస్ఓ లీమారోస్, జడ్పిహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయురాలు లక్ష్మదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమం, అభివృద్ధే ముఖ్యం

### పామిడిలో సి.సి.రోడ్డు నిర్మాణానికి భూమిపూజ .. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం..

**పామిడి (తెలుగోడు), జనవరి 9 :**
ప్రజాసంక్షేమం అభివృద్దే తమకు ముఖ్యం అని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. పామిడి పట్టణంలో పలుచోట్ల నిర్మించిన డ్రైనేజీ కాలువలను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం శుక్రవారం ప్రారంభించారు. అనంతరం కొత్తబస్టాండ్ వద్ద సి.సి.రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చటమే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటైందని తెలిపారు. ఒకవైపు అమరావతి వంటి ఆధునిక నగరాలను నిర్మిస్తూ క్వాంటమ్ వ్యాలీ ఏఐ లాంటి టెక్నాలజీతో రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరిస్తూనే నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతూ ప్రత్యేకించి పామిడిని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలియజేశారు.

రైతుల అభ్యున్నతికి ఎన్డీఏ ప్రభుత్వం కృషి..

రైతులకు అండగా ఉంటూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వమని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. మండల పరిధిలోని రామరాజుపల్లిలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. రైతులకు భూ హక్కులపై భద్రత కల్పించే విధంగా దిశగా ప్రభుత్వం మీ భూమి మీ హక్కు అంటూ ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తుండటం శుభపరిణామం అంటూ రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఉద్దేశ్యంతో ముందుకెళ్తున్న ముఖ్యమంత్రి


పామిడిలో సి.సి.రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

చంద్రబాబునాయడు అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూతనందించే క్రమంలో పథకాలను ప్రవేశపెడుతూ మార్గదర్శకులుగా నిలుస్తున్నారని వెల్లడించారు. అనంతరం ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ షర్మిల, ఎంపిడిఓ తేజోష్ణ, డిప్యూటీ ఎంపిడిఓ అశ్వర్థమనాయుడు, పి.కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెటుయార్డు మాజీ ఛైర్మెన్ కత్రిమల ప్రభాకరచౌదరీ, వైస్ ఛైర్మెన్ కొట్టం మాలిక్, క్లస్టర్ ఇంచార్జ్ జింకల సంజీవకుమార్, నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌసుపీర, మాజీ రూరల్ కన్వీనర్ ముసలిరెడ్డి, కన్వీనర్లు బొమ్మా మోహన్, సురేష్ రెడ్డి, జిల్లా మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, పఠాన్ ఖలందర్, బాబా ఫక్రుద్దీన్, హుసేన్ పీర, జనసేనపార్టీ అధ్యక్షలు ధనుంజయ, బిజేపి అద్యక్షలు అంజినాయక్, నాయకురాలు పూజారి లక్ష్మదేవి పాల్గొన్నారు.


రామరాజుపల్లి ప్రజాదర్బార్ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం. రైతులకు నుండి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం


మంత్రాలయం శాసనసభ్యులు బాల నాగిరెడ్డిని కలిసిన యాడికి వైసిపి మండల కన్వీనర్ సంజీవ రాయుడు

## మంత్రాలయం ఎమ్మెల్యేను కలిసిన వైసీపీ మండల కన్వీనర్ సంజీవరాయుడు

**యాడికి (తెలుగోడు), జనవరి 9 :**
కర్నూలు జిల్లా మంత్రాలయం శాసనసభ్యులు బాల నాగిరెడ్డిని యాడికి మండల వైకాపా కన్వీనర్ సంజీవ రాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రాలయంలో జరిగిన ఎల్ఐసి ఏజెంట్ల సమావేశంలో పాల్గొన్న మంత్రాలయం శాసనసభ్యులు బాలనాగిరెడ్డిని కలిసి తాడిపత్రి నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితుల గురించి వివరించారు.


శివ మాలాదారులకు అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

## శివదీక్షాపరులకు అన్నదానం

**గురుస్వామి బొంబాయి రమేష్ నాయుడు ..**

**యాడికి (తెలుగోడు), జనవరి 9 :**
యాడికి పట్టణంలోని స్థానిక (పాత శివాలయం) శ్రీ పార్వతీ సమేత భోగ లింగేశ్వర స్వామి దేవస్థానం లో జనవరి 5వ తేదీ నుండి మహాశివరాత్రి పర్వదినం వరకు శివదీక్షపరులకు గురు స్వామి బొంబాయి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శివదీక్ష పరులు ప్రతి ఒక్కరూ ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఆ పార్వతీ సమేత భోగలింగేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలని శివదీక్ష మండలి వారు తెలిపారు.

# ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 9 :**
పట్టణంలోని టైలర్స్ కాలనీలోని ద లోటస్ ఇంటర్నేషనల్ స్కూల్ నందు శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందస్తు సంక్రాంతి వేడుకలల్లో భాగంగా చిన్నారులంతా మన సంస్కృతిని ప్రతిబింబించేలా, తెలుగుతనం ఉట్టిపడేలా పంచకట్టు, పట్టు పరికిణిలతో చూడచక్కగా తయారయ్యారు. రంగురంగుల రంగవల్లుల మధ్య సంక్రాంతి సంబరాలను జరుపుకున్నారు. పాఠశాల డైరెక్టర్ ప్రవీణ,


పంచ కట్టు, పట్టు పరికిణిలతో చిన్నారులు


భోగి మంటను వెలిగిస్తున్న అధ్యాపకులు

అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ బాలు, అకాడమిక్ డైరెక్టర్ సురేష్ పాల్గొని సంక్రాంతి యొక్క ప్రాముఖ్యతను పిల్లలకు వివరించారు. పండుగ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్ శిరీష, స్వాతి, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.


తలుపూరు హైస్కూల్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన ఎస్‌టియు నాయకులు

## టెన్త్ విద్యార్థులకు ఎస్‌టియు మెటీరియల్ పంపిణీ

**ఆత్మకూరు (తెలుగోడు), జనవరి 9 :**
ఎస్‌టియు రూపొందించిన పదవ తరగతి స్టడీ మెటీరియల్‌ను దాత కోటేశ్వరీ దేవి సహకారంతో ఆత్మకూరు, కూడేరు విద్యార్థులకు ఉచితంగా పంపిణి చేశారు. శుక్రవారం ప్రధానోపాధ్యాయులు గంగాభవాని, శ్రీదేవి, ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి, సీనియర్ నాయకులు శివయ్య చారి, మండల నాయకులు సుదర్శన్, తిమ్మక్క, మల్లిఖార్జున, లక్ష్మనారాయణ ద్వారా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకొని పాఠశాలలో వంద శాతం ఫలితాలు సాధించడానికి తప్పకుండా కృషి చేస్తామని అధ్యాపాకులు తెలిపారు. ఇది విద్యార్థులకు బాగా ఉపయోగపడుతుందని అధ్యాపకులు పేర్కొన్నారు.

## భర్త కోసం 7 నెలల బిడ్డతో మహిళ ఆందోళన


**అనంతపురం రూరల్ (తెలుగోడు), జనవరి 9 :**
అనంతపురంలోని రాజహంస అపార్ట్‌మెంట్ ఎదుట మహిళ నిరసన చేపట్టింది. రెండేళ్ల క్రితం ఫ్రీలాన్సర్ సాగర్‌తో రాణి వివాహం జరిగింది. వ్యవసాయశాఖలో ఉద్యోగిగా పని చేస్తున్న రాణి, ప్రసవం కోసం 8 నెలల క్రితం పుట్టింటికి వెళ్లింది. బిడ్డ పుట్టిన తర్వాత సాగర్, అతని తల్లిదండ్రులు రాణిని ఇంట్లోకి రానివలేదు. దీంతో 7 నెలల బిడ్డతో రాజహంస అపార్ట్‌మెంట్‌లోని సాగర్ ఇంటి ముందు రాణి ఆందోళనకు దిగింది.

# గర్భవతులకు వైద్య పరీక్షలు

### సివిఆర్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..

యాడికి, (తెలుగోడు) జనవరి 9 :
యాడికి, రాయలచెరువు గ్రామాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గర్భవతులకు వైద్యాధికారులు శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. యాడికిలో వైద్యాధికారులు డాక్టర్ పరమేష్. డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి, రాయల చెరువులో డాక్టర్ అప్పయ్య, డాక్టర్ దేవ రాజన్ ఆధ్వర్యంలో గర్భవతులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ప్రతినెల 9వ తేదీ ప్రధానమంత్రి సురక్షత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన గర్భవతులకు పరీక్షలు చేసి తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. గర్భవతులు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎండలో తిరగరాదని, ప్రతిరోజు 6 లీటర్ల మంచినీరు తాగాలని, పరిసరాల పరిశుభ్రత. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆరోగ్య సమస్యలు


వైద్య పరీక్షలకు వచ్చిన గర్భవతులు


యాడికి ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి పరమేశ్వర్.

ఉంటే వెంటనే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి రావాలని, కాన్పులకు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలోని చేసుకోవాలని, పోషకాహారం ఆవశ్యకత, బర్త్ ప్లాన్, ఆరోగ్య వైద్య గురించి వివరించారు. అనంతరం వివిధ గ్రామాల నుండి వైద్య పరీక్షలు వచ్చిన గర్భవతులకు యాడికి ఆరోగ్య కేంద్రంలో సి వి ఆర్ డెవలప్మెంట్ సొసైటీ, రాయలచెరువు దాతలు డా. శివ ప్రసాద్ రెడ్డి ఏఐజి హాస్పిటల్ హైదరాబాద్, రాయల చెరువు పారిశ్రామికవేత్త సి వి రమణా రెడ్డి రాయలచెరువు వారి సహకారంతో గర్భవతులకు భోజన వసతి కల్పించడం జరిగినది. అలాగే రాయలచెరువు ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భవతులకు డాక్టర్ అప్పయ్య డాక్టర్. దేవరాజన్ వైద్య సేవలు చేసి వారికి అవగాహన కలిగించారు. అనంతరం మధ్యాహ్నం. రాయలచెరువు పారిశ్రామికవేత రంజిత్ కుమార్ గర్భవతులకు భోజన సౌకర్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, తోపాటు తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు, సిహెచ్ ఓ జుబెద, సబితా రాణి. సూపర్వైజర రామ్ ప్రసాద్ గౌడ్, షబ్బీర్ , శోభారాణి. ఎం ఎల్. హెచ్.పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


యాడికి ఆరోగ్య కేంద్రంలో సివిఆర్ డెవలప్మెంట్ సొసైటీ గర్భవతులకు ఏర్పాటు చేసిన భోజనం వడ్డిస్తున్న వైద్యులు, సిబ్బంది భోజనం చేస్తున్న గర్భవతులు

# చెత్త నుండి సంపద తయారీ కేంద్రం తనిఖీ

### ఇంటింటి చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన.. డిప్యూటీ ఎంపీటీవో, శశికళ..

**యాడికి (తెలుగోడు), జనవరి 9 :**
యాడికి మండల పరిధిలోని రాయలచెరువు గ్రామంలో చెత్త నుండి సంపద తయారు కేంద్రాన్ని డిప్యూటీ ఎంపీటీవో శశికళ శుక్రవారం తనిఖీ చేశారు. ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించి ప్రజలకు అవగాహన కలిగించారు. గ్రామ సమీపంలో ఉన్న చెత్త నుండి సంపద తయారు చేయు కేంద్రం (డంపింగ్ యార్డ్)లో డిప్యూటీ ఎంపీటీవో శశికళ పరిశీలించి పొడి చెత్త తడి చెత్త వేరుచేసి వాటిలో వాన పాములు వదిలి ఎరువులు తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సలహాలు ఇచ్చారు. అనంతరం గ్రామ సచివాలయంలో సిబ్బంది. హాజరు పట్టికలు. ఇంటి పన్ను కోలాయి పన్ను తదితర రికార్డులు తనిఖీ చేశారు. రాయల చెరువు చెత్త నుండి సంపద తయారు కేంద్రాన్ని సచివాలయాన్ని తనిఖీ చేశారు. సిబ్బందికి చెట్లను పెంచాలని గ్రామ పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి గ్రామంలో ఇంటింటికి చెత్త బయట వేయకుండా బుట్ట వేయాలని పంచాయతీ సిబ్బంది వచ్చినా వెడల బండి లో వేయాలని సూచించాడు. కాల్వలను పరిశుభ్రంగా చేయాలని ప్రజలకు పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో శశికళ ప్రజలకు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీటీవో శశికళతో అరుణ్ కుమార్. కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్ టెక్నికల్ అసిస్టెంట్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


ఇంటింటి చెత్త సేకరణను పరిశీలిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో శశికళ


రాయల చెరువులో చెత్త నుండి సంపద తయారు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఫ్యూటీ ఎంపీడీవో శశికళ

# సంస్కృతి మన జీవనాడి

## శ్రీ జ్యోతి హైస్కూల్‌లో మిన్నంటిన ముందస్తు సంక్రాంతి సంబరాలు .. ప్రధానోపాధ్యాయులు మిడతల లక్ష్మనారాయణ..


పండుగ వాతావరణంలో శ్రీ జ్యోతి హైస్కూల్ పాఠశాల ఉపాధ్యాయుల బృందం

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 9 :**
ఆధునిక పోకడల్లో మన పండుగ సంబరాలు, పల్లెటూరి ఆచారాలు మరుగున పడిపోతున్న, నేటి తరానికి మన మూలాలను గుర్తు చేస్తూ, బత్తలపల్లిలోని శ్రీ జ్యోతి హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలను ప్రధానోపాధ్యాయులు మిడతల లక్ష్మీనారాయణ ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో రంగురంగుల ముగ్గులు, భోగిమంటల సందడితో పాఠశాల ప్రాంగణం ఒక చిన్నపాటి పల్లెటూరును తలపించింది. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిడతల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పండుగ


కోడి పందాలు నిర్వహిస్తున్న దృశ్యం

అంటే కేవలం సెలవు దినంగా మారిపోతోందని, ఈ పండుగ వెనుక ఉన్న పరమార్థం, శాస్త్రీయతను యువతరం మర్చిపోతుందని ఆయన పేర్కొన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు కేవలం ఆచారాలు మాత్రమే కాదు, అవి మన అస్తిత్వం, పెద్దలను గౌరవించడం, సమాజంలో కలిసిమెలిసి జీవించడం వంటి నైతిక విలువలు ఈ పండుగల ద్వారానే అలవాడతాయని అన్నారు. వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి విద్యార్థుల పైనే ఉంది అని అన్నారు. అనంతరం ముగ్గుల సందడిలో విద్యార్థినులు రంగురంగుల ముగ్గులు వేసి, గొబ్బెమ్మలతో అలరించి, భోగి మంటలు కోడిపందాలు నృత్య ప్రదర్శనలతో విద్యార్థులు పల్లెటూరి పండుగ వాతావరణం తెచ్చారు. అనంతరం ముగ్గుల పోటీలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో స్కూల్ డైరెక్టర్ ధర్మతేజ తో పాటు, ఉపాధ్యాయులు నాగ పెద్దిరాజు, శంకరయ్య, వెంకటపతి, పరశురాము, అనిల్, లక్ష్మ, ఫర్జాన, నాగలక్ష్మ, ధనలక్ష్మ, గీత, సువర్ణ, ఉమాదేవి విద్యార్థులు తోపాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.


ఎంపికైన విద్యార్థులతో పాఠశాల సిబ్బంది

## జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు రామాపురం విద్యార్థులు

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 9 :**
జాతీయ స్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలకు రామాపురం విద్యార్థులు ఏంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటనాయుడు తెలిపారు. శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ నాయుడు, ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మ నారాయణ విలేకరులతో మాట్లాడుతూ గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో రామాపురంలో జరిగిన పదవ జూనియర్స్ రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎస్. ఇబ్రహీం, ఎస్. జస్విత ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 29 నుండి ఫిబ్రవరి 2 వరకు తమిళనాడు రాష్ట్రంలోని ఈరోడ్‌లో జరిగే జాతీయస్థాయి జూనియర్స్ బాల్‌బాడ్మింటన్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ బాల్ బ్యాడ్మింటన్ జట్టు తరుపున పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


రికార్డులను తనిఖీ చేస్తున్న ఎంఇఓ శ్రీధర్

## పాఠశాల తనిఖీ
ఎంఇఓ శ్రీధర్ ..

**రొళ్ల (తెలుగోడు), జనవరి 9 :**
మండలంలోని జి ఎన్ .పాళ్యం ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఎస్.ఎన్. శ్రీధర్ శుక్రవారం తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు, మార్కుల రిజిస్టర్, ఎగ్, చిక్కి ల రిజిస్టర్, విద్యార్థుల షూ కొలతల రిజిస్టర్, మొదలైన రికార్డులను పరిశీలించారు. సంక్రాంతి సెలవులు ఉన్నందున ఉపాధ్యాయులు మార్కులను ఆన్లైన్ లో నమోదు చేయవలసి ఉంటుందని కావున తమ వెంట నమోదు చేసే యంత్రాన్ని తీసుకువెళ్లాలని సూచించారు.

## 13న ఆర్‌జి పల్లిలో చింతతోపుల బహిరంగవేలం
పంచాయతీ కార్యదర్శి రాజునాయక్..

**అగళి (తెలుగోడు), జనవరి 9 :**
మండలంలోని ఆర్ జి పల్లి గ్రామ పంచాయతీలో 2025-26 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ ఆధీనంలో ఉన్న చింత చెట్ల ఫలసాయానికి ఆర్‌జి పల్లి గ్రామంలోని బస్టాండ్ ఆవరణంలో సర్పంచ్ సన్నమ్మ రంగయ్య ఆధ్వర్యంలో ఈనెల 13న మంగళవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట మధ్యలో బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి రాజు నాయక్ తెలిపారు.



వేలంలో పాల్గొనేవారు వేలం పాట ప్రారంభానికి ముందుగా 5000 రూపాయలు ధరావతు పైకం చెల్లించి వేలం పాటలో పాల్గొనవలసి ఉంటుందన్నారు. వేలంపాట దక్కించుకున్న వారికి డిపాజిట్ మొత్తం 5000 రూపాయలను వాపస్ ఇవ్వబడదన్నారు.మిగతా వారికి వెనక్కి ఇవ్వబడునని తెలిపారు. వేలం పాట పాడు వారందరూ తమ ఆధార్ కార్డులను తప్పక తీసుకురావాల్సి ఉంటుందన్నారు.వేలం పాట దక్కించుకున్న వారు అదే రోజు సాయంత్రం ఐదు గంటల లోపు పాట పాడిన మొత్తం డబ్బులను చెల్లించాల్సి ఉంటుందని వారు తెలిపారు.ఆసక్తి గలవారు అత్యధికంగా వేలంలో పాల్గొని పంచాయతీ అభివృద్ధికి పాటుపడాలని తెలియజేస్తూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఏపిటిఎఫ్ క్యాలెండర్లు ఆవిష్కరణ

**అగళి (తెలుగోడు), జనవరి 9 :**
మండలంలోని నరసంబూది ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ యొక్క 2026 నూతన క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి జి.చంద్రశేఖర్ నాయుడు, నరసంబూది ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.అబ్దుల్ ఆజాద్, మండల ప్రధానకార్యదర్శి ప్రశాంత్, ఉపాధ్యాయులు సత్యవతి, విజయలక్ష్మ , షబ్బీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు కర్తవ్యం నిర్వహణతో పాటు వారి హక్కులు, విధుల గురించి తెలుసుకోవాల్సిన అవసరం చాలా ఉందని,ఉపాధ్యాయ మార్గదర్శిని లో జీవోలతో సహా విషయాలు క్షణ్ణంగా ఉంటాయని వివరించారు..


ఏపిటిఎఫ్ క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఎంఈఓ -2 చంద్రశేఖర్ నాయుడు

# ఎంపీటీసీల గైర్హాజరు .. మండల సర్వసభ్య సమావేశం వాయిదా

## నేడు మళ్లీ సర్వసభ్య సమావేశం ..

**రొళ్ల (తెలుగోడు), జనవరి 9 :**
స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం ఎంపీటీసీలు హాజరు కాకపోవడంతో శనివారం నాటికి వాయిదా పడినట్లు ఎఓ ప్రసాద్ తెలిపారు. సమావేశానికి అన్ని శాఖల మండలస్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీ నుంచి నామినేటెడ్ అయినా ప్రతినిధులు సర్పంచ్‌లు హాజరైనారు. కానీ 11 మంది ఎంపీటీసీలకు గాను ఎ ఒక్కరూ హాజరుకాకపోవడంతో తప్పనిసరిగా సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేయాల్సి వచ్చింది. కొత్తగా పాలకమండలిని ఎన్నుకొనేంతవరకు తాము హాజరు కామని ఎంపీటీసీ లు తెలియజేస్తున్నారు. ఈమెరకు శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించడానికి ఎంపీటీసీ లందరికి మరోసారి సమాచారాన్ని చేరవేశారు.

***రెండవ రోజైన సర్వసభ్య సమావేశం జరిగేనా..***
మండల పరిషత్ పాలక వర్గం లేకపోవడం తో ఎంపీటీసీ లు మొదటి రోజు సర్వసభ్య సమావేశానికి డుమ్మాకొట్టారు. కనీసం రెండవ రోజైన సర్వసభ్య సమావేశానికి హాజరై సర్వసభ్య సమావేశాన్ని జరపనిస్తారా లేదా అనే సందేహం వ్యక్తం అవుతుంది.

***పాలకవర్గం రద్దుతో ఆగిపోయిన అభివృద్ధి పనులు..***
మండల పరిషత్ పాలక వర్గం రద్దు కావడంతో గత రెండున్నర నెలలనుంచి


సభ్యులు హాజరు కాకపోవడంతో ఖాళీగా ఉన్న కుర్చీలు

మండల పరిషత్ కు సంబంధించిన అభివృద్ధి పనులు జరగక ఆగిపోయాయి. గతంలో చేసిన పనులకు సైతం బిల్లులు చెల్లింపులు జరగలేదు. పాలక మండలి ఎన్నికయ్యే వరకు ఎలాంటి బిల్లులు చెల్లించరాదని మెజారిటీ ఎంపీటీసీ లు సర్వసభ్య సమావేశం లో డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. చేసిన పనులకు బిల్లులు చెల్లింపులు జరగకపోవడం ఒక ఎత్తయితే, ప్రస్తుతం మండల పరిషత్ దాదాపు 70 లక్షలు వరకు నిధులున్న ఖర్చు చేయలేని పరిస్థితి. ఎంపీపీ ఎన్నికలు నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుందో పాలక మండలి ఎప్పుడు ఏర్పడుతుందో అభివృద్ధి పనులు ఎప్పుడు జరుగుతాయో వేచి చూడాలి.

# వక్క తోటలో రైతులకు విజ్ఞాన యాత్ర

**అమరాపురం (తెలుగోడు), జనవరి 9 :**
మండల పరిధిలో వలస గ్రామంలో వ్యవసాయ సంచాలకులు కృష్ణమీనన్ ఆధ్వర్యంలో పెనుగొండ , మడకశిర డివిజన్లకు సంబంధించిన రైతు సోదరులకు వక్క తోట, తమలపాకు పంటలపై విజ్ఞాన యాత్ర నిర్వహించారు. వలస గ్రామంలోని శివ రుద్రప్ప రైతు పొలంలో రైతులకు వక్క పంట, తమలపాకులు, మిరియాలు పంటలపై వాటి సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శివ


వక్క సాగులో మెళకుశలు వివరిస్తున్న రైతు శివ రుద్రప్ప


మాట్లాడుతున్న మండల వ్యవసాయ అధికారి మంజునాథ్

రుద్రప్ప, మడకశిర సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణ మీనన్, మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ మాట్లాడుతూ వక్క పంటలో వచ్చే లోటుపాట్లను అలాగే ఏ విధంగా సేంద్రియ వ్యవసాయం చేయాలి అనే విషయాలను రైతులకు క్షణ్ణంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మడకశిర డివిజన్ సంబంధించిన వ్యవసాయ సిబ్బందితోపాటు రైతులు అలాగే పెనుగొండ డివిజన్ కు సంబంధించిన వ్యవసాయ సిబ్బందితో పాటు రైతులు .. రైతు సేవ కేంద్రాల అధికారులు సేంద్రీయ వ్యవసాయ సిబ్బంది(జెడిఎన్ఎఫ్) పాల్గొనన్నారు.

# కుంచిటిగ వక్కలిగల సమస్యల పరిష్కారానికి కృషి

## శ్రీ శ్రీ శ్రీ హనుమంతనాథ స్వామీజీ ..

**రొళ్ల (తెలుగోడు), జనవరి 9 :**
కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో కుంచిటిగా వక్కలిగలు ఎదురుకొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఏలేరాంపుర పిఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ హనుమంతనాథ స్వామీజీ వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రం మధుగిరి తాలూకా రొళ్ల మండలానికి అనుకోని ఉన్నహొసకెరా సమీపంలోని శ్రీ లక్ష్మదేవి దేవస్థానం ఆవరణలో మధుగిరి నియోజకవర్గ కుంచటిగా శ్రీగిరి


రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మినారాయణను సన్మానించిన కులస్థులు


శ్రీ హనుమంతనాథ స్వామీజీని సన్మానించిన వక్కలిగ కులస్థులు

ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ హనుమంతనాథ స్వామీజీ అధ్యక్షతన నూతన కమిటీ ఎన్నుకొన్నారు. ఈసందర్భంగా నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆంధ్రప్రదేశ్ కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మినారాయణ మధుగిరి, సిరా సంఘం అధ్యక్షులు మడకశిర నుంచి నరసిగౌడ్, రాజశేఖర్ కులస్థులు హాజరై కుంచిటిగా వక్కలిగల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమానికి మధుగిరి నియోజకవర్గంలోని కుంచిటిగా ఒక్కలిగ కులస్తులు అధిక సంఖ్యలో హాజరైనారు.

## గుడ్డుగురికి పాఠశాలలో నీటి సమస్య పరిష్కారం
దాత పూర్వ విద్యార్థి భాస్కర్ ..

**రొళ్ల (తెలుగోడు), జనవరి 9 :**
ఎన్నో ఏళ్లుగా నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న గుడ్డుగురికి ప్రాథమిక పాఠశాలకు పూర్వవిద్యార్థి భాస్కర్ (పోస్ట్ గోవిందప్ప కుమారుడు) రూ. 8000తో పైప్ లైన్ సింటేక్స్ అమర్చి నిరంతరం నీరు వచ్చే విధంగా కృషి చేశారు. కొత్తగా అమర్చిన కొళాయిని ఎంఇఓ శ్రీధర్, దాత భాస్కర్‌ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ సుబ్రహ్మణ్యం గ్రామ పెద్దలు పాల్గొన్నారు. దాతను ఎంఇఓ శ్రీధర్ ఉపాధ్యాయులు అభినందించారు.


నీటి కొళాయిని ప్రారంభిస్తున్న దృశ్యం


విద్యార్థినికి కంటి పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులు

## బాలికల ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

*33 మంది విద్యార్థులకు దృష్టిలోపం గుర్తింపు.. త్వరలో ఉచితంగా కంటి అద్దాల పంపిణీ .. వైద్యాధికారి డాక్టర్. అరుణ్ కుమార్..*

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 9 :**
మానవ శరీర అవయవాలన్నిటిలోకి కన్ను అత్యంత సున్నితమైందని, దానిని సంరక్షంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్, ఆప్తాలమిక్ ఆఫీసర్ డాక్టర్ ఉరుకుందప్ప పేర్కొన్నారు. శుక్రవారం బత్తలపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో మొత్తం 33 మంది విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నట్లు వైద్యులు గుర్తించినట్లు తెలిపారు. వీరికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం త్వరలోనే ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేస్తామని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు. విద్యార్థినులకు కంటి సమస్యలు రాకుండా నివారించుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కంటికి జబ్బులు సుఖ గాని వైద్యుని సంప్రదించి సురక్షతమైన కంటిని కాపాడుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉరుకుందప్ప, అనిల్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్, హెల్త్ సూపర్వైజర్ అశ్వర్థ నారాయణ, స్కూల్ ప్రధానోపాధ్యాయులు జయంతి, ఆరోగ్య కార్యకర్తలు మారుతి, డేవిడ్, ఆశా కార్యకర్త సునీత తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు స్క్రబ్ టైపస్ వ్యాధి పట్ల అవగాహన కల్పిస్తున్న మలేరియా సబ్ యూనిట్ అధికారి షమీవుల్లా

## స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అవగాహన

**అగళి (తెలుగోడు), జనవరి 9 :**
మలేరియా సుబ్యూనిట్ ఆఫీసర్ షమీవుల్లా ఆధ్వర్యంలో ఆగలి మండలం లోని రాగలింగనహల్లి జడ్పీ హెచ్ స్కూల్ నందు శుక్రవారం స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి షమీవుల్లా మాట్లాడుతూ ఈవ్యాధి చిగ్గర్ మైట్ అనే క్రిమి కాటుద్వారా ఓరియంటియో సుషూగమీ పేరుగల బ్యాక్టీరియా వలన సంక్రమించునని తెలియచేయడం జరిగినది,ఈ చిగ్గర్ మైట్ గడ్డివాములు,పొలాలు, పొదలు,పశువులపాకలు, వ్యవసాయ క్షత్రాలలో ఆవాసం ఉండునని, వీటిలో పనిచేయు వారికి ఈ వ్యాధి సంక్రమించే ప్రమాదం ఉంటుందని తెలియజేయడం జరిగింది.కాబట్టి వీటిలో పనిచేయు వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈవ్యాధి ఒకరి నుంచి ఒకరికి వ్యాపించదని తెలియజేశానేజ ఈ వ్యాధి గురించి స్కూల్ నందు అవగాహన అనంతరం ర్యాలీ నిర్వహించారు. వ్యాధి గురించి ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, చికిత్స ద్వారా నయం అవుతుందని అన్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు హిందూపురం, అనంతపురం జిల్లా ఆసుపత్రులలో చేస్తారన్నారు. వ్యాధికి అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి షమీవుల్లా, ఆరోగ్య కార్యకర్త సుందరయ్య, స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఆశాలు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఏపీటీఎఫ్ నూతన సంవత్సర డైరీ క్యాలెండర్ విడుదల చేస్తున్న తెలుగుదేశం నాయకులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు

## ఏ. పి. టి. ఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**అమరాపురం (తెలుగోడు), జనవరి 9 :**
ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అమరాపురం మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అమరాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తెలుగుదేశం జిల్లా ఉపాధ్యక్షులు రత్నమ్మ నరసింహమూర్తి, మడకశిర నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మండల వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ దాదా పీర్, సమక్షంలో ఏ.పి. టి.ఎఫ్. 2026 నూతన సంవత్సరం, డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ టీ.ఎఫ్. . అమరాపురం మండల అధ్యక్షులు హనుమంతరాయప్ప, ప్రధాన కార్యదర్శి బి. అశోక్, సీనియర్ నాయకులు సి. తిప్పేస్వామి, గోవిందప్ప, డి. లింగప్ప, సేవా నాయక్, గంగప్ప, జె. కృష్ణమూర్తి, ఎస్. మంజునాథ్, కే. రఘువీర్, ఆర్. తిప్పేస్వామి, ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

## 441 మంది ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసుల జారీ దారుణం
*డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఖండన*

**రొళ్ల (తెలుగోడు), జనవరి 9 :**
శ్రీ సత్య సాయి జిల్లాలో 441 మంది ఉపాధ్యాయులకు సాంకేతిక లోపాల మధ్య 7న ఫేషియల్ అటెండెన్స్ సాయంత్రం(ఔట్ టైం) పూట వేయలేదని నోటీసులు అందించి సంజాయిషీ కోరడం అత్యంత బాధాకరమని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మారుతి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టుబడి గౌస్ లాజమ్ అన్నారు. యాప్‌లు, అటెండెన్స్ సిస్టమ్ సరిగా పనిచేయడం లేదని, ముందు వాటిని సవరించాలన్నారు. అలా కాకుండా ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడాన్ని వారు తప్పుపట్టారు. పనిచేస్తున్న ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేయవద్దని హితువు పలికారు. ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను భయపెట్టే చర్యలు తక్షణమే నిలిపివేయాలన్నారు. షోకాజ్ నోటీసులు, సంజాయిషీ వెంటనే ఉపసంహరించుకోవాలనిజిల్లా అధ్యక్షులు మారుతి ప్రసాద్,జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టుబడి గౌస్ లాజమ్ డిమాండ్ చేసారు.


జిల్లా అధ్యక్షులు మారుతీ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కట్టుబడి గౌస్


నాగిరెడ్డి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన టైలర్ యూనియన్ సభ్యులు

## టైలర్ యూనియన్ తరపున నాగిరెడ్డి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కౌతాళం (తెలుగోడు), జనవరి 9 :**
మండల కేంద్రంలో **బుధవారం జరిగిన** బైక్ ప్రమాదంలో టైలర్ యూనియన్ సంఘం సభ్యులు నాగిరెడ్డి, ఆయన తల్లి మృతి చెందారు. విషయం తెలుసుకున్న టైలర్ యూనియన్ సంఘం సభ్యులు సంపత్, ఆచారి, మారేస్, మొహమ్మద్ దనీఫ్ సంఘం తరపున నాగిరెడ్డి కుటుంబానికి 12 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఎరిగేరి గ్రామంలో బంగారమ్మ అవ్వ దేవర వెళ్లి మొక్కులు తీర్చుకొని తిరిగి వస్తుండగా కౌతాళం సమీపంలోని పెద్ద వంక వద్ద ఆటో బలంగా ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న తల్లి మహాదేవి, కొడుకు నాగిరెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. కుటుంబాన్ని మానవతా దృష్టితో ఆదుకోవాలన్న సంకల్పంతో కౌతాళం మండలానికి చెందిన టైలర్ మిత్రులందరం కలిసి ఆర్థిక 12,100 సహాయాన్ని వారి కుటుంబానికి అందించినట్లు టైలర్ సభ్యులు తెలిపారు. కష్ట కాలంలో ఉన్న ప్రతి ఒక్క టైలర్ కుటుంబాన్ని మనమే ఆదుకోవాలని అన్నారు. స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచి, సహాయం చేసిన ప్రతి ఒక్క టైలర్ యూనియన్ ధన్యాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో టైలర్ యూనియన్ సభ్యులు హుస్సేన్, భీమేష్, నిలిస్, మనోహర్, తికిడి మహబూబ్, ప్రహ్లాద్, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.


నాగిరెడ్డి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన దేశాయ్ ప్రహల్లాద ఆచారి, సర్పంచ్ పాల్ దినకర్

## తల్లికొడుకు మృతికి నివాళులు

**కౌతాళం వైకాపా మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద ఆచారి**

**కౌతాళం (తెలుగోడు), జనవరి 9 :**
రోడ్డు ప్రమాదంలో కౌతాళం గ్రామానికి చెందిన నాగిరెడ్డి, ఆయన తల్లి మహాదేవమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న కౌతాళం వైకాపా మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద ఆచారి మృతదేహాలను సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని సూచించారు._ మట్టి ఖర్చులకు తగిన ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో కౌతాళం సర్పంచ్ పాల్ దినకర్, ఉప సర్పంచ్ సక్రి తిక్కయ్య , హైస్కూల్ మాజీ చైర్మన్ వడ్డే రాము, వార్డ్ మెంబర్ రామకృష్ణ , మండల యవజన కార్యవర్గ చక్కెర శ్రీరామ్, వాలంటీర్ రామక్రిష్ణ, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఖాదర్ లింగ, మరియు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**సీనియర్ నేత కాశీ విశ్వనాథ్ ..**

**కౌతాళం (తెలుగోడు), జనవరి 9 :**
కౌతాళం మండల కేంద్రమైన కౌతాళం గ్రామంలో వాటర్ మెన్‌గా పనిచేస్తున్న చంద్రరాజు తల్లి ములుగుందం జోతమ్మ అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఉరుకుంద ఈరన్న దేవస్థానం పాలకమండలి మాజీ చైర్మన్ చెన్న బసప్ప సోదరుడు, కౌతాళం మండలం సీనియర్ నాయకులు కాశీ విశ్వనాథ్ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మట్టి ఖర్చులకు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ఎస్ఎల్ కార్యదర్శి రాజబాబు, గాబ్రిల్, శీనా, గోపాల్, గురిలింగ, గిడ్డయ్య, పుగ్గి నాగప్ప, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .


మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన సీనియర్ నేత కాశీ విశ్వనాథ్


చంద్ర తల్లికి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సీనియర్ నేత కాశీ విశ్వనాథ్

## రాకేష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**యువ నాయకులు సతీష్ నాయుడు మండల అధ్యక్షులు సురేష్ నాయుడు**

**కౌతాళం (తెలుగోడు), జనవరి 9 :**
మంత్రాలయం తెదేపా ఇంచార్జీ రాఘవేంద్ర రెడ్డి తనయులు యువనాయకులు రాకేష్ రెడ్డికి యువ నాయకులు సతీష్ నాయుడు, మండల అధ్యక్షులు సురేష్ నాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారి స్వగ్రామనికి వెళ్ళి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మరెంతో ఉన్నత స్థాయికి చేరి ప్రజలకు సేవగుణం,ఆయుషు ఆరోగ్యాలు ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమములో యువ నాయకులు రాజారెడ్డి తెలుగు యువత మౌనేష్, నాగరాజు ,ప్రణయ్, భీమ తదితరులు పాల్గొన్నారు.


రాకేష్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సురేష్ నాయుడు, సతీష్ నాయుడు

# సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

## రెయిన్ బో ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో అట్టహాసంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు ..

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 9 :**
భారతదేశం సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లు అని, హిందువులు జరుపుకునే ఉగాది, దసరా, దీపావళి, సంక్రాంతి మొదలగు పండుగలలో సంక్రాంతి పండుగకు ప్రత్యేకత ఉందని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ నరవ శశిరేఖ అన్నారు. శుక్రవారం పెద్దకడబూరు గ్రామంలోని రేయిన్ బో ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ నరవ శశిరేఖ

సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరవ శశిరేఖ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను 'పొంగల్ పండుగ', పెద్ద పండుగ' అని కూడా పిలుస్తారని గుర్తు చేశారు. పండుగల వల్ల సమాజంలోని వ్యక్తుల మధ్య స్నేహభావం, ఐకమత్యం పెరుగుతాయని అన్నారు. పండుగలలో తెలుగు ప్రజలందరికీ ముఖ్యమైన పండుగ సంక్రాంతి అని తెలిపారు. భారత సౌరమానాన్ని అనుసరించి వచ్చే పండుగ ఇది, మనకు 12 తెలుగు నెలలు ఉన్నాయని, అలాగే 12 రాశులు కూడా ఉన్నాయని, సూర్యుడు ఒక్కో నెలలో ఒక్కో రాశిలోకి ప్రవేశిస్తాడని, అలా ప్రవేశించడాన్ని 'సంక్రమణం' అంటరాని పేర్కొన్నారు. అలా సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే మకర సంక్రమణం రోజును మాత్రమే మనం సంక్రాంతి పండుగగా జరుపుకుంటామన్నారు. ఈ పండుగ జనవరి నెలలో వస్తుందని, ఈ నెలలో రైతులకు పంట చేతికి వస్తుందని, భారతదేశ ప్రజల ముఖ్య వృత్తి వ్యవసాయం కాబట్టి దాదాపు వ్యవసాయ వృత్తి కలవారందరికీ


రెయిన్‌బో హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో పాల్గొన్న విద్యార్థుల తల్లులు

ఈ నెలలో పంట చేతికి అంది ధన ధాన్యలక్ష్మలు నిలువ ఉంటాయని, ఈ పండుగకు నెలరోజుల ముందే ధనుర్మాసం ప్రారంభమవుతుందన్నారు. ఈ మాసములో స్త్రీలు వేకువనే లేచి వాకిళ్ళు శుభ్రం చేసి పేడతో కళ్ళాపి చల్లి అందమైన ముగ్గులు వస్తారని, ఆవు పేడతో గొబ్బిళ్ళను తయారు చేసి, ఆ గొబ్బిళ్ళను బంతిపూల లాంటి పువ్వులతో అలంకరించి ముగ్గుల మధ్య ఉంచుతారని గుర్తు చేశారు. ఈ మూడు రోజుల పండుగ వేడుకలలో మొదటి రోజును భోగి, రెండవ రోజును సంక్రాంతి పండుగ, మూడవ రోజును కనుమ పండుగగా జరుపుకుంటామన్నారు. భోగిపండుగ రోజున వేకువతోనే లేచి ఇళ్ళలో పనికిరాని కర్ర, చెక్కలు వంటి పాత వస్తువులు, కొంతమంది తాటి ఆకులు మొదలగు వాటితో భోగిమంటలు వస్తారని అన్నారు.

భోగి మంటలు వేశాక తల స్నానాలు చేస్తారని, భోగినాడు 'పులగం' అంటే బియ్యం, పెసరపప్పుతో కలిపిన అన్నాన్ని దేవుడికి నివేదన చేసి దానిలో బెల్లం, నెయ్యి కలుపుకుని తింటారన్నారు. భోగి నాటి సాయంత్రం మహిళలు చిన్న పిల్లలకు భోగిపళ్ళు పోస్తారని, వాటిలో రేగుపండ్లు, మరమరాలు అంటే (బొరుగులు), చిల్లర డబ్బులు, పువ్వుల రెక్కలు కలిపి భోగిపళ్ళను పోస్తారని గుర్తు చేశారు. చుట్టు ప్రక్కల ముత్తైదువులను పిలిచి పిల్లలకు భోగిపళ్ళు పోయించి వారిచే ఆశీర్వాదం పొందుతారని తెలిపారు. మరుసటి రోజును మకర సంక్రాంతి పండుగగా జరుపుకుంటారని, ఆ రోజు నుంచే ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభం అవుతుందన్నారు. సంక్రాంతి నాడు సంక్రమణ సమయంలో చనిపోయిన తల్లిదండ్రులకు, పెద్దలకు తర్పణాలు వదులుతారని, ఆ రోజు పరమాన్నం, గారెలు, బొబ్బట్లు రకరకాల పిండివంటలతో పెద్దలకు నైవేద్యం పెట్టి కొత్త బట్టలు వారికి పెట్టి, ఆ బట్టలు ధరిస్తారన్నారు. అంతే కాకుండా కొత్తగా చేతికి వచ్చిన పంటలోని బియ్యంతో, అరిసెలు, జంతికలు, కజ్జికాయలు వంటి రకరకాల పిండివంటలు తయారు చేసి బంధు మిత్రులకు పంచిపెడతారన్నారు.

పిల్లలందరూ డాబాల మీద కలుసుకుని గాలిపటాలను, ఎగురవేస్తూ సందడి చేస్తారని, మొత్తం మీద ఈ నెల అంతా హరిదాసులు, గంగిరెద్దులు, గాలిపటాలు, జంగమదేవరలతో సందడి సందడిగా ఉంటుందని, అందుకే హిందువులు జరుపుకొనే పండుగలలో సంక్రాంతి ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నట్లు తెలిపారు.

**ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు పంపిణీ..**

అంతకు ముందు ముందస్తు సంక్రాంతి వేడుకల్లో భాగంగా పాఠశాల ఆవరణలో విద్యార్థుల తల్లులకు, మహిళా ఉపాధ్యాయులకు నిర్వహించిన ముగ్గుల పోటీలు నిర్వహించారు.

ఇందులో విజేతలైన తల్లులు కళ్యాణి, మేఘన, సంగీత, పవిత్ర, లలిత, గౌతమీలకు మాజీ ఎంపీపీ నరవ శశిరేఖ బహుమతులు పంపిణీ చేశారు. అలాగే విజేతలుగా నిలిచిన మహిళా ఉపాధ్యాయులు కావ్యశ్రీ, గీత, భార్గవి, చంద్రకళకు కరస్పాండెంట్ గోవిందరెడ్డి బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు అట్టహాసంగా రంగు రంగుల గాలిపటాలను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.


ముగ్గుల పోటీలలో విజేతగా నిలిచిన విద్యార్థిని తల్లి కళ్యాణి, ఉపాధ్యాయురాలు కావ్యశ్రీకి బహుమతి అందజేస్తున్న దృశ్యం. గాలిపటాలను ఎగురవేస్తున్న విద్యార్థులు

## శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న టీడీపీ యువనేత రాకేష్ రెడ్డి

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 9 :**
మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్ర రెడ్డి తనయులు, టీడీపీ యువనేత రాకేష్ రెడ్డి శుక్రవారం పెద్దకడబూరు మండలం చిన్నకడబూరు గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. రాకేష్ రెడ్డి పుట్టిన రోజు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆర్టీఎస్ తాలూకా కన్వీనర్ దశరథ రాముడు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొత్రు రామాంజనేయులు, టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ గోనుమాను నరసన్న, కోసిగి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కలుగొట్ల లక్ష్మన్న, టీడీపీ నాయకులు, కార్యకర్తలు రాకేష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ ఆంజనేయ స్వామి కరుణ కటాక్షలు రాకేష్ రెడ్డికి మెండుగా ఉండాలని, భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదిగి ప్రజాసేవకు అంకితం కావాలని ఆకాంక్షించారు. అలాగే మాధవరం గ్రామంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో హెచ్. మురవణి సాగునీటి సంఘం అధ్యక్షలు సత్యన్న గౌడ్, టీడీపీ గ్రామ అధ్యక్షులు సొంటెన్న, టీడీపీ నాయకులు చెన్నకేశవ తదితరులు కేక్ కట్ చేసి టీడీపీ యువనేత రాకేష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షంచారు.


చిన్నకడబూరులో శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న రాకేష్ రెడ్డి



రాకేష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నాయకులు. హెచ్ మురవణి టీడీపీ నేతల సమక్షంలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ యువనేత రాకేష్ రెడ్డి

## అదనపు వసూళ్లపై కఠిన చర్యలు తప్పవు

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ గోవింద రావు..**

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 9 :**
వినియోగదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ గ్యాస్ సిలిండర్ బిల్లులో పేర్కొన్న ధరకు మించి ఒక్క రూపాయి కూడా అదనంగా చెల్లించాల్సిన అవసరం లేదని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ గోవింద రావు స్పష్టం చేశారు. దీపం--2 పథకం అమలు తీరుపై క్షేత్రస్థాయిలో పరిశీలన, ప్రజల నుండి నేరుగా అభిప్రాయాలు తెలుసుకునే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెద్దకడుబూరు మండల పరిధిలోని హనుమాపురం, పెద్దకడుబూరు గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా గత మూడు నెలలుగా ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో పనితీరు వెనుకబడినట్లు గుర్తించి పెద్దకడుబూరులోని మాధురి భారత్ గ్యాస్ ఏజెన్సీ పనితీరును డైరెక్టర్ ప్రత్యేకంగా తనిఖీ చేశారు. ఆ ఏజెన్సీ పరిధిలోని వినియోగదారులతో నేరుగా మాట్లాడి గ్యాస్ సిలిండర్ సరఫరా విధానం, బిల్లింగ్ విధానం, ధరల వసూలు తీరుపై సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదుల ప్రకారం, గ్యాస్ సిలిండర్ బిల్లు ధరపై అదనంగా వసూలు చేస్తున్నట్లు ప్రజలు డైరెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా హనుమాపురం గ్రామంతోపాటు


మాట్లాడుతున్న రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ గోవిందరావు


హనుమాపురంలో గ్యాస్ సిలిండర్ ధరలపై విచారిస్తున్న రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ గోవిందరావు

పెద్దకడుబూరు మండలంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇదే తరహా అదనపు వసూలు జరుగుతున్నట్లు వినియోగదారులు స్పష్టంగా తెలిపారు ఈ వ్యవహారంపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ గోవిందరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్యాస్ సిలిండర్ బిల్లులో పేర్కొన్న ధరకు మించి ఏ రూపంలోనూ అదనపు వసూలు చేయరాదని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, డిస్ట్రిబ్యూటర్లు , డెలివరీ బాయ్స్‌ను హెచ్చరించారు. భవిష్యత్తులో ఎక్కడైనా అదనపు వసూలు జరిగినట్లు నిర్ధారణ అయితే సంబంధిత ఏజెన్సీలపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అదేవిధంగా గ్యాస్ డెలివరీ సిబ్బంది వినియోగదారులతో మర్యాదగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, సేవల నాణ్యతను మెరుగుపరుచుకోవాలని డైరెక్టర్ సూచించారు. గ్యాస్ వినియోగదారులు కూడా తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, బిల్లులో పేర్కొన్న ధరకు మించి ఎలాంటి అదనపు మొత్తాలు చెల్లించవద్దని ఆయన స్పష్టంగా తెలియజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న దీపం--2 పథకం ద్వారా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు న్యాయమైన ధరలకే గ్యాస్ సిలిండర్లు అందేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని, గ్యాస్ ఏజెన్సీల పనితీరుపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ కొనసాగుతుందని డైరెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఎలాంటి అక్రమ చర్యలను ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజా రఘువీర్, మండల తహసీల్దార్ గీతా ప్రియదర్శిని, ఆర్ఐ జెర్మియా తదితరులు పాల్గొన్నారు.


పెద్దకడబూరులో వివరాలు అడిగి తెలుసుకుంటున్న రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ గోవిందరావు

# శ్రీశైలంలో మహాశివరాత్రికి విస్తృత ఏర్పాట్లు

### ఖచ్చితమైన ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సమీక్ష సమావేశం.. నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్..


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్

**శ్రీశైలం (తెలుగోడు), జనవరి 9 :**
శ్రీశైల మహా క్షేత్రంలో మహాశివరాత్రికి వచ్చేభక్తులకు సౌకర్యవంతమైన, సంతృప్తికరమైన దర్శనం కల్పించేలాగా చర్యలు తీసుకోవాలని ఏర్పాట్లలో ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేలాగా చూడాలని అధికారులను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలం మహాక్షేత్రానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా, స్వామి-అమ్మవార్లను సౌకర్యవంతంగా దర్శించుకునేలా ఖచ్చితమైన ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. శుక్రవారం శ్రీశైల దేవస్థానం అన్నప్రసాద వితరణ భవన ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, ఆత్మకూరు, దోర్నాల, శ్రీశైలం డీఎఫ్వోలు విగ్నేష్ అపోవా, నీరజ్, భవిత కుమారి, ట్రస్ట్ బోర్డు సభ్యులు భరద్వాజ శర్మ, అనిల్ కుమార్, గుండ్ల గంగమ్మ, కాశీనాథ్, రేఖ గౌడ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 8 నుంచి మార్చి 18 వరకు నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో దేవస్థానం సిబ్బంది, పోలీస్, జిల్లా అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యవంతమైన, సంతృప్తికరమైన దర్శనం కల్పించేలా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది సుమారు 20 శాతం మేర అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అదనపు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ప్రధానంగా పారిశుద్ధ్యం, త్రాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, రవాణా, క్యూలైన్ల నిర్వహణ, భక్తులకు శీఘ్రంగా సౌకర్యవంతమైన దర్శనం వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా పనులు చేపట్టాలని అధికారులను సూచించారుశ్రీశైల పరిసర ప్రాంతాలను 11 జోన్లుగా విభజించి, ప్రతి జోన్‌కు ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణతో పాటు పకడ్బందీ చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. క్షేత్ర పరిధిలో పారిశుద్ధ్య పనులు నిరంతరంగా కొనసాగించేలా 24 గంటలు మూడు షిఫ్టులుగా శానిటేషన్ సిబ్బందిని నియమించాలని డీపీఓను ఆదేశించారు. లక్షలాది మంది పాదయాత్ర భక్తులు సుమారు 46 కిలోమీటర్ల దూరం నడిచి వచ్చే మార్గాల్లో మెడికల్ క్యాంపులు, అంబులెన్సులు, డస్ట్‌బిన్లు, టాయిలెట్లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. 46 కిలోమీటర్ల పరిధిలోని కొలనులు, బావులు, అలాగే శ్రీశైల పరిధిలోని నీటి నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించాలని ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈని ఆదేశించారు. పాదయాత్ర మార్గమంతటా త్రాగునీరు, చలువ పందిళ్లు, టాయిలెట్లను ఏర్పాటు చేయాలన్నారు. భీముని కొలను, కైలాసద్వారం ప్రాంతాల్లో భక్తులు ఆరోగ్య ఇబ్బందులకు గురయ్యే అవకాశాలు ఉన్నందున స్ట్రెచర్లు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని డీఎంఅండ్ హెచ్‌ఓను ఆదేశించారు. అత్యవసర వైద్య సేవల కోసం 7 అంబులెన్సులను సిద్ధంగా ఉంచడంతో పాటు, 10 ప్రదేశాల్లో మెడికల్ క్యాంపులను ఏర్పాటు భీముని కొలనులో భక్తుల రద్దీ అధికంగా ఉండే నేపథ్యంలో మూడు షిఫ్టులలో నిరంతర వైద్య శిబిరం ఏర్పాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలతో పాటు ఇతర జిల్లాల నుంచి దాదాపు 1800 బస్సులు వచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పటిష్టమైన ప్రణాళికతో పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, తిరిగి వెళ్లే మార్గాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తులకు అవసరమైన సమాచారాన్ని అందించేందుకు హెల్ప్‌డెస్క్‌లు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ శాఖ పరిధిలోని చెక్‌పోస్టుల వద్ద మహాశివరాత్రి పర్వదినాల్లో ఎలాంటి రుసుం వసూలు చేయకుండా వాహనాలను అనుమతించాలని ఫారెస్ట్ అధికారులకు సూచించారుఅగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు, లింగాల గట్టు ప్రాంతంలో ప్రత్యేక అప్రమత్తతతో పర్యవేక్షణ భక్తుల భద్రతకు అత్యంత పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. భక్తులకు అవసరమైన సమాచారం అందించేందుకు హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయడంతో పాటు, భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. ఆత్మకూరు నుంచి శ్రీశైలం వరకు రహదారి మరమ్మతులు చేపట్టి వాహనాల రాకపోకలు సులభతరం చేయాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న మలుపుల వద్ద అద్దాలు ఏర్పాటు చేయడంతో పాటు, సమాచార సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.

ఘాట్ రోడ్లలో భద్రత దృష్ట్యా అనుభవజ్ఞులైన డ్రైవర్లను నియమించి వాహనాల నిర్వహణ చేపట్టాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. దోమల నియంత్రణకు ఫాగింగ్ మిషన్లను వినియోగించాలని మలేరియా అధికారులను ఆదేశించారు. హెూటళ్లలో విక్రయించే ఆహార పదార్థాల్లో కల్తీ జరగకుండా నమూనాలు సేకరించి తనిఖీలు నిర్వహించడంతో పాటు ధరల సూచిక బోర్డులు ప్రదర్శించేలా సివిల్ సప్లై, లీగల్ మెట్రాలజీ అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరాకు అవసరమైన ఏర్పాట్లు చేయడంతో పాటు అదనపు జనరేటర్లు సమకూర్చాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులకు సూచించారు.

జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. గతంలో చోటుచేసుకున్న చిన్న లోటుపాట్లను సరిదిద్దుకుంటూ, సుమారు 3 వేల మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. క్యూలైన్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే సాక్ష గణపతి సమీపంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఫారెస్ట్, పోలీస్ శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించార.

దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, శ్రీశైలంలో భక్తుల కోసం చేపట్టిన ఏర్పాట్లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ట్రాఫిక్ అంతరాయాలను తొలగించేందుకు 7 ప్రదేశాల్లో హైడ్రాలిక్ క్రేన్లు, రికవరీ వ్యాన్లను అందుబాటులో ఉంచామన్నారు. వాహనాల రద్దీ నియంత్రణకు 27 ఎకరాల విస్తీర్ణంలో 5,450 వాహనాలు పార్కింగ్ చేయగల సదుపాయాన్ని కల్పించనున్నట్టు తెలిపారు. ఈ ఏడాది భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మొత్తం 36 లక్షల లడ్డు ప్రసాదాలను తయారు చేయడంతో పాటు, వాటి పంపిణీ కోసం 15 లడ్డు ప్రసాదాల కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అధికారులందరూ కూడా సిబ్బంది సమన్వయంతో ఈ మహాశివరాత్రి కి శ్రీశైలం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేలాగా సమన్వయంతో పని చేస్తూ మహాశివరాత్రి ని విజయవంతం చేయాలని కార్య నిర్వహణ అధికారి ఎం శ్రీనివాసరావు కోరారు.


సమావేశానికి హాజరైన జిల్లా యంత్రాంగం


ఆర్డీఓకు ఏపీఎంఎఫ్ వినతిపత్రం అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ నాయకులు

## బద్వేలులో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు స్థలం మంజూరు చేయాలి

### ఆర్డీఓకు ఏపీఎంఎఫ్ వినతి

**బద్వేల్ (తెలుగోడు), జనవరి 9 :**
ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ బద్వేల్ నియోజకవర్గం అధ్యక్షులు ఆవుల కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు బద్వేల్‌లో ప్రెస్ క్లబ్ కోసం స్థలాన్ని మంజూరు చేయాలని కోరుతూ స్థానిక కార్యాలయంలో ఆర్డిఓ చంద్రమోహన్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిత్యం సమాజంలో ప్రజా సమస్యలపై పోరాడుతున్న జర్నలిస్టులకు బద్వేల్ లో కనీసం ప్రెస్ క్లబ్ కూడా లేకపోవడంతో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. వార్తా సేకరణల కోసం అనేక అవస్థలు పడుతున్న జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని ఇప్పటికే అనేక దఫాలుగా అధికారులకు విన్నవించి ఉన్నామని తెలిపారు. ఆ మేరకు స్పందించిన ఆర్డిఓ చంద్రమోహన్ బద్వేల్ లో ప్రెస్ క్లబ్ ఏర్పాటు కోసం స్థలాన్ని తప్పనిసరిగా మంజూరు చేస్తామని ఏపీ ఎంఎఫ్ నాయకులకు హామీ ఇచ్చారు. ఆమేరకు ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేసుకోవడానికి భవనం నిర్మాణం కోసం నిధులను కూడా సమకూర్చుకోవాలని అప్పుడే బద్వేల్లో ప్రెస్ క్లబ్ ఏర్పడి జర్నలిస్టులకు అన్ని విధాలుగా అనుకూలంగా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు దేవిరెడ్డి వెంకట సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి రఘు రాములు, వర్కింగ్ సెక్రటరీ సురేష్ బాబు, సహాయ కార్యదర్శి ఏ. కిషోర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు రహీమ్, రవికుమార్, చాంద్ బాషా, చీదెళ్ల వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.


ఫ్రైడే డ్రై డే కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## ఫ్రైడే డ్రై డే కార్యక్రమం

**బద్వేల్ (తెలుగోడు), జనవరి 9 :**
బద్వేల్ పట్టణం సురేంద్ర నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గుంతపల్లి వార్డు సచివాలయం నందు డాక్టర్ వై. శ్రీనివాసులు వైద్యాధికారి, ఉప ఆరోగ్య విద్యాధికారి బి. వెంగయ్య,సిద్ధవటం మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ప్రతి కుటుంబము ప్రతి ఒక్కరూ ఫ్రైడే డ్రై డే పాటించాలని గ్రామ మరియు వార్డు ప్రజలకు తెలియపరిచారు. బి.వెంగయ్య మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత పాటించడం వలన ఆ వ్యక్తికి ఆ కుటుంబానికి ఎటువంటి వ్యాధులు వ్యాపించవని తెలియజేయడమైనది, ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ బ్యాక్టీరియా గురించి గ్రామ వార్డు ప్రజలకు ఈ జ్వరం రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు చర్యలను గురించి తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్స్ శ్రీరామయ్య వి.జనార్ధన్ రావు మాట్లాడుతూ కీటక జనిత వ్యాధులు గురించి,దోమలు ఉత్పత్తిఅయి ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించి గ్రామ మరియు వార్డ్ ప్రజలకు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలోఆరోగ్య కార్యకర్త శివకుమారి మరియు ఆశా కార్యకర్తలు నిర్మల జయమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం సహాయం నిధి చెక్కు అందజేత

**ఎమ్మిగనూరు (తెలుగోడు), జనవరి 9 :**
నందవరం మండల పరిధిలోని ముగతి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త పింజరి దస్తగిరికి సీఎం సహాయం నిధి కింద 35000 చెక్కు ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వరరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు .ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతతూ అనారోగ్యంతో బాధపడుతూ ప్రవేటు హాస్పటల్ దాదాపు 70 వేలు రూపాయలు వరకు ఖర్చు అయిందని నా పరిస్థితి గురించి టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్,మండల టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ భార్గవ్ యాదవ్ లు ఎమ్మెల్యే ద్రుష్టి కి తీసుకెళ్లగా ఎమ్మెల్యే సిఎం సహాయ నిధి నుండి నాకు 35 వేలు మంజూరు చేశారని నాకు ఆనందగా ఉందని నిరుపేదలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గుగ్గిరి నరసింహులు,గొర్రెల సంఘం అధ్యక్షుడు కొండారెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ కడుబూరి,చింతకాయల లక్ష్మన్న,తదితరులు


లబ్ధిదారుడికి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వరరెడ్డి

## అన్న ప్రసాద పథకానికి విశాఖ భక్తుడి విరాళం

**శ్రీశైలం (తెలుగోడు), జనవరి 9 :**
శ్రీశైలం మహా క్షత్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల నిత్య అన్నప్రసాద పథకానికి విశాఖపట్నం కి చెందిన అంబటి రామ అహల్య దంపతులు లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఈ విరాళాన్ని ఆలయ అధికారులు స్వీకరించి విరాళానికి సంబంధించిన రసీదుతో పాటు స్వామి అమ్మవార్ల లడ్డు ప్రసాదాలను ఇచ్చి దాతను ప్రోత్సహించారు.


విరాళాన్ని ఆలయ అధికారులకు అందిస్తున్న భక్తులు

# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

### పనులు వేగవంతం. ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి కృతజ్ఞతలు.. బదినేహాల్ గ్రామస్తులు ..

**కౌతాళం (తెలుగోడు), జనవరి 9 :**
బదినేహాల్ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి చొరవ చూపిన మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. బదినేహాల్ గ్రామస్తులు తాగునీటి కొరతతో ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని బి.ఆర్.వీరభద్ర గౌడ ,సర్పంచ్ పంపన్న గౌడ్, అత్రి గౌడ్ యూత్ మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లారు. ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడటం వల్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తపరిచారు. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు కాబట్టే బాల నాగిరెడ్డి మంత్రాలయంలో నాలుగు సార్లు తిరుగులేని నేతగా విజయ ఢంకా మోగించారన్నారు. .ప్రజా సమస్యలపై పోరాటం చేయడానికి ఎప్పుడు ముందుండే రాంపూరం రెడ్డి సోదరుల వెనుకే అశేష ప్రజానీకం, కార్యకర్తలున్నారని అత్రిగౌడ యూత్ సభ్యులు తెలిపారు.గ్రామ ప్రజల కష్టాలలో తోడుండే వై బాలనాగిరెడ్డి , వై.ప్రదీప్ రెడ్డి , ధరణి రెడ్డి ఎమ్మెల్యే పిఏ వెంకటరామిరెడ్డి వీరభద్ర గౌడ ,ప్రసన్న గౌడ గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు,కార్యకర్తలు, అత్రి గౌడ యూత్ సభ్యులు పాల్గొన్నారు.


మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని కలిసిన బదినేహాల్ గ్రామస్తులు


గ్రామంలో తాగునీటి పైప్‌లైన్ వేస్తున్న దృశ్యం

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

### డిప్యూటీ ఇంజనీర్ కులాయప్ప..

**బద్వేల్ (తెలుగోడు), జనవరి 9 :**
బద్వేల్ మండల పరిధి శ్రీనివాసపురం, గానుగపెంట, పి పి కుంట సబ్ స్టేషన్‌ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ డిప్యూటీ ఇంజనీర్ కులాయప్ప, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టీ శివకుమార్ తెలిపారు. మిన్నూర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్లో మరమ్మతులు చేయనున్నట్లు చెప్పారు. దీంతో ఉద యం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



## డైరీ రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక

**కేరళ, జనవరి 9:**
గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు డైరీ రంగం వెన్నెముకగా నిలుస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.


విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వరరెడ్డి

## ఎమ్మెల్యే డాక్టర్. బి.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూరు (తెలుగోడు), జనవరి 9 :**
ఎమ్మిగనూరు శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా, దివంగత బి.వి. మోహన్ రెడ్డి స్మృతిలో, వీవర్స్ కాలనీ మైదానంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి "ఒంగోలు ఎద్దుల బలప్రదర్శన" కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్. బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొని బహుమతులు అందించారు. కార్యక్రమానికి సహకరించిన స్పాన్సర్లకు కృతజ్ఞతలు తెలిపారు. వివిధ జిల్లాలు, రాష్ట్రాల నుండి వచ్చిన శక్తివంతమైన ఒంగోలు ఎద్దులు ప్రదర్శనలో పాల్గొని ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

# ముగిసిన రాష్ట్రస్థాయి ఒంగోలు ఎద్దుల బలప్రదర్శన పోటీలు

ఈ ఎద్దుల బలప్రదర్శన రైతుల సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించడంతో పాటు రైతులకు ఎంతో ఆనందం, ఉత్సాహాన్ని కలిగించే కార్యక్రమంగా నిలిచింది. ముఖ్యంగా రైతాంగం పెద్ద సంఖ్యలో హాజరై ఈ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు రాష్ట్రానికి వెన్నెముకలని, వారి సంక్షమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు, సహాయ చర్యలను అమలు చేస్తూ రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు. ఇలాంటి సంప్రదాయ క్రీడలు, కార్యక్రమాలు రైతుల ఆత్మగౌరవాన్ని పెంచుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ , ప్రజా ప్రతినిధులు, నిర్వాహకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వరరెడ్డి

# పౌష్టికాహారంతోనే గర్భిణులకు ఆరోగ్యం

**ఉచిత భోజన సదుపాయం.. పాటిల్ కొండారెడ్డి..**
**మండల విద్యాధికారి డాక్టర్ ప్రియాంక..**

బెళుగుప్ప (తెలుగోడు ) జనవరి 9:
పౌష్టికాహారం తీసుకోవడంతోనే గర్భిణీలు ఆరోగ్యంగా ఉండగలుగుతారని మండల వైద్యాధికారిణి డాక్టర్ ప్రియాంక పేర్కొన్నారు. శుక్రవారం బెళుగుప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతినెల 9వ తేదీన నిర్వహించే ప్రధానమంత్రి సురక్షత మాతృత్వ అభియాన్ పథకంలో భాగంగా హై రిస్క్ గర్భవతులను గుర్తించి, గర్భిణీ స్త్రీలను పరీక్షించి వారికి రక్త శాతం,బీపీ పరీక్షలు చేయడం గర్భిణీ స్త్రీలకు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చు పౌష్టికాహారం మంచి ఆకుకూరలు తీసుకోవాలని ఆరోగ్య సలహాలను గర్భిణీ స్త్రీలకు డాక్టర్ ప్రియాంక తెలియచేశారు. ప్రధానమంత్రి సురక్షత మాతృత్వ అభియాన్ పథకంలో భాగంగా వైద్య పరీక్షల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే గర్భవతులకు కీర్తిశేషులు పాటిల్ చంద్రశేఖర్ రెడ్డి కుమారుడు పాటిల్ కొండారెడ్డి ఉచిత భోజన సౌకర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ,


గర్భిణీలకు ఉచితంగా భోజనం అందించిన పాటిల్ కొండారెడ్డి. చిత్రంలో డాక్టర్ ప్రియాంక


గర్భిణీలను పరీక్షస్తున్న మండల వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక

# మొదటి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 195వ జయంతి

గుత్తి తెలుగోడు జనవరి 9.
గుత్తి ఆర్‌యస్‌లోని సామాజిక వాదుల ఆధ్వర్యంలో భారతదేశ మొదటి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 195వ జయంతిని ఘనంగా నిర్వహించారు. సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే ఆశయాలు సాధనలో భాగంగా సావిత్రిబాయి ఫాతిమా షేక్ సేవకులు ఇరువురు మొదటి ఉపాధ్యాయురాలిగా అనేక అవమానాలు కష్టాలు ఎదుర్కొని సంస్కరణలు చేసి విద్య కొరకు అనేక విద్యాలయాల్లో నెలకొల్పి నిస్వార్థంగా విద్యా బోధనలు ఇచ్చి సమాజాన్ని చైతన్యవంతం చేయడం జరిగిందని పలువురు వక్తలు అభిప్రాయపరిచారు ఈ సందర్భంగా ఎంపీపీ నెంబర్.1 పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ భాను ని దుశ్యాలువాలు పూలదండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కే యం. రంగనాయకులు జిఎం భాష మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిందె వరలక్ష్మ యాదవ్ మున్సిపల్ కౌన్సిలర్ వరదరాజులు రిటైర్డ్ టీచర్ దేవారం సామాజికవాదులులి అరుణ్ కుమార్ ప్రియాంక, క్రిష్ట కరీం జబీర్,రఫీ,రవితేజా తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించి ఆమె చేసిన సేవలను గుర్తు చేసుకోని కొనియాడారు.


ఫాతిమా షేక్ చిత్రపటానికి నివాళు లర్పిస్తున్న సామాజిక సేవా కార్యకర్తలు


పాఠశాల ప్రధానోపాధ్యాయులను సత్కరిస్తున్న సామాజిక సేవా కార్యకర్తలు


సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో భోగి మంటలు వేసి నృత్యం చేస్తున్న విద్యార్థుల తల్లులు, చిన్నారులు

# ఆనందానికి సంతోషానికి ప్రతీక సంక్రాంతి

**సన్ రైజర్స్ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు..**
**విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు..**
**విజేతలకు బహుమతుల ప్రధానం..**
**ముఖ్య అతిథులుగా ఎస్ఐ శివ,**
**ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు..**

బెళగుప్ప (తెలుగోడు), జనవరి 8 :
సంక్రాంతి పండుగ ఆనందానికి సంతోషానికి ప్రతీక అని యస్ఐ శివ పేర్కొన్నారు. శుక్రవారం బెళుగుప్ప సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ మారెన్న అధ్యక్షతన ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందస్తు సంక్రాంతి వేడుకల సందర్భంగా పాఠశాలలో పచ్చటి పైర్లు, ఎద్దుల బండ్లు, ధాన్య రాసులు,కోడి పుంజులు, హరిదాసు, ముత్యాల ముగ్గులతో పల్లెటూరి వాతావరణన్ని కళ్ళకు కట్టినట్లుగా చూపారు. సాంప్రదాయబద్ధంగా చిన్నారులకు భోగి పళ్ళు పోసి హారతులు ఇచ్చారు. విద్యార్థుల తల్లులకు ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముందస్తు సంక్రాంతి వేడుకల కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఎస్ఐ శివ, ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు ప్రమీల, విమల, రజిత లక్ష్మ, భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా


చిన్నారులకు భోగి పండ్లు పోస్తున్న ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు, విద్యార్థుల తల్లులు

ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్ఐ శివ మాట్లాడుతూ సంక్రాంతి మకర సంక్రాంతి ( మకర సంక్రాంతి) అనేది సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే రోజున జరుపుకునే ఒక ముఖ్యమైన పంటల పండుగ. ఇది ఉత్తరాయణం ప్రారంభాన్ని సూచిస్తుంది. రైతులు పంటల కోసం ప్రకృతికి కృతజ్ఞతలు తెలుపుతారన్నారు. ముఖ్యంగా మహిళలు ఇంటిముందు ముగ్గులు భోగి మంటలు పిండివంటలతో సంబరాలు చేసుకుంటారు. సూర్యుడు మకర రాశిలోకి మారడం దాని ప్రధాన అంశం ఇది ఆరు నెలలు ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభాన్ని సూచిస్తుందన్నారు. రైతులు తమ పంటల కోత మరియు నూర్ పీడీలు పూర్తి అయిన సందర్భంగా పశువులను పూజిస్తూ సంక్రాంతిని జరుపుకుంటారన్నారు. ప్రకృతి పశువులకు కృతజ్ఞతలు చెప్పుకునే పండుగ ఈ పండుగను భోగి మకర సంక్రాంతి కనుమ ముక్కనుమ గా నాలుగు రోజులు గా జరుపుకుంటారన్నారన్నారు. సన్ రైజర్స్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు చిన్ననాటి నుంచే సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థుల తల్లులకు నిర్వహించిన ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు, వీణా టీచర్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. విద్యార్థుల తల్లులు వేసిన ముగ్గులను పరిశీలించి మొదటి, ద్వితీయ, తృతీయ, స్థానాలలో గెలుపొందిన వారితో పాటు మిగిలిన వారిని కూడా ప్రోత్సహిస్తూ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అనంతరం చిన్నారులు సంక్రాంతి సంబరాల్లో భాగంగా చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివ, కరస్పాండెంట్ మారెన్న, డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు ప్రమీల, విమల,రజిత లక్ష్మ, భువనేశ్వరి,తో పాటు వీణా టీచర్, ఉపాధ్యాయ బృందం సంధ్య, శైలజ,భారతి, రషీద, ఎర్రి స్వామి, నాగవేణి, శిరీష,నవీన, మాల శ్రీ, అంజలి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు


సన్‌రైజర్స్ పాఠశాలలో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి వేడుకల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ శివ


సంక్రాంతి పాటలకు నృత్యం చేస్తున్న చిన్నారులు


ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందించిన, ఎస్ఐ శివ, కరస్పాండెంట్ మారెన్న, పాల్గొన్న ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు


స్వచ్ఛ రథం అందిస్తున్న డిడిఓ విజయలక్ష్మి. యాడికి ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛ రథంపై వివరిస్తున్న డిడిఓ విజయలక్ష్మి

# ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి

**రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన .. ఎస్ఐ శివ..**

బెళుగుప్ప (తెలుగోడు )జనవరి 9:
ద్విచక్ర వాహనాలలో ప్రయాణించేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ శివ సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన బెళుగుప్ప సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎస్ఐ శివ జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) జగదీష్ ఉత్తర్వుల మేరకు జాతీయ రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్న ఆదేశాలతో విద్యార్థుల తల్లిదండ్రులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు ఖచ్చితంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాల్లో ప్రయాణించేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనాలు యొక్క వేగ పరిమితిని పాటించాలన్నారు. అలాగే కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. వాహనాలు నడిపేవారు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ పొందాలన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు మైనర్లకు ( పిల్లలకు) వాహనాలను నడపడానికి ఇవ్వరాదన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి తమ ప్రయాణాన్ని సుఖమయం చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా మహిళల భర్తలకు హెల్మెట్లను పోలీసులు ఉచితంగా అందజేశారు. మహిళలు తమ భర్తలు హెల్మెట్ ధరించే విధంగా ఇంటికి వెళ్లి తెలియజేయాలని యస్ఐ శివ పేర్కొన్నారు. ఈ సమావేశంలో యస్ఐ శివ, పాఠశాల కరస్పాండెంట్ మారెన్న, కానిస్టేబుల్ నాగరాజు, ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


హెల్మెట్లతో విద్యార్థుల తల్లిదండ్రులు


సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, హెల్మెట్లను ఉచితంగా అందజేస్తున్న ఎస్ఐ శివ, కరస్పాండెంట్ మారెన్న కానిస్టేబుల్ నాగరాజు

# 17న చెత్త సేకరణ గ్రామ పరిశుభ్రత స్వచ్ఛరథం ప్రారంభం

**ప్లాస్టిక్ నివారిస్తాం..**
**గ్రామాన్ని పరిశుద్ధం చేస్తాం..**
**డిడివో విజయలక్ష్మి..**

యాడికి (తెలుగోడు), జనవరి 9 :
యాడికి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం రికార్డులను డిడిఓ విజయలక్ష్మి శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఎం.పీ.డీవో, వీర రాజు, డిప్యూటీ ఎం.పీ.డీ.వో. శశికళ యాడికి ఇంచార్జ్ ఈవో అరుణ్ కుమార్, కార్యదర్శి రాజు వివిధ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 17న యాడికి గ్రామం నుండి స్వచ్ఛరథం కార్యక్రమం ప్రారంభించాలన్నారు. వారంలో ఆరు రోజులపాటు ఒక్కొక్క గ్రామంలో స్వచ్ఛరథం కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ స్వచ్ఛరథాన్ని చాంద్ బాషాకు ప్రభుత్వం అప్పచెప్పినట్లు డిడిఓ. విజయలక్ష్మ తెలిపారు. గ్రామాలలోని ప్రజలు తమ ఇంట్లో ఉన్న పొడి చెత్తను తడి చెత్తను వేరు వేరు వేయాలని పొడి చెత్త లోని ప్లాస్టిక్, ఐరన్, అట్ట పెట్టెలు వంటివి స్వచ్ఛ రథం వాహనాలకు అందించాలన్నారు. దానికి బదులుగా ప్రజలకు స్వచ్ఛరథం వాహనాల వారు చెత్తకు సమానమైన విలువ కలిగిన నిత్యవసర సరుకులను ఉచితంగా అందిస్తారన్నారు. ప్రజలు ప్లాస్టిక్ అట్టపెట్టలో పొడి చెత్తను స్వచ్ఛ రథం వాహనానికి వేసి నిత్యావసర వస్తువులు తీసుకోవాలన్నారు. దీనిపై ఆయా పంచాయతీ కార్యదర్శులు ఒకరోజు ముందుగానే ఆయా గ్రామాల్లో దండోరా వేయాలని తెలిపారు. సేకరించిన చెత్తను సమానమైన విలువ కలిగిన నిత్యావసర సరుకులు ఇంటింటికి తిరిగి అందిస్తారన్నారు. ప్లాస్టిక్ రహిత గ్రామాలను తీర్చిదిద్దడమే కాక పరిసరాల పరిశుభ్రత మెరుగుపరచడం స్వచ్ఛరథం కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని విజయలక్ష్మి సిబ్బందికి సూచించారు,

గ్రామంలో చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహించి గ్రామం పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం స్వచ్ఛ వాహన రథాన్ని చాంద్‌బాషాకు అప్పగించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులతో సమావేశమైన డిడివో విజయలక్ష్మి ఇంటి పన్ను వసూలు త్వరగా చేయాలని అన్నారు. స్వామిత్ర తదితర కార్యక్రమం గురించి వివరించారు. ఈనెల 17న యాడికి గ్రామపంచాయతీ నుండి ప్రారంభం చేస్తామని వారు తెలిపారు. వేములపాడు గ్రామ పంచాయతీ చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శిలు రాజు. మహేశ్వర్ రెడ్డి. సచివాలయ సిబ్బంది తదితరులు తెలిపారు.


వేమలపాడు చెత్త నుండి సంపద తయారు కేంద్రంలో పరిశీలిస్తున్న డిడిఓ విజయలక్ష్మి, కార్యదర్శులతో మాట్లాడుతున్న డిడిఓ విజయలక్ష్మి

# వాడివేడిగా బెళుగుప్ప మండల సాధారణ సర్వసభ్య సమావేశం

## ప్రజలకు సేవలు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదు.. మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో మరింత అభివృద్ధి చేస్తాం..

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 9 :**
బెళుగుప్ప ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ పెద్దన్న అధ్యక్షతన నిర్వహించిన మండల సాధారణ సర్వసభ్య సమావేశం వాడి వేడిగా సాగింది. అజెండా ప్రకారం మొదట వ్యవసాయ శాఖకు సంబంధించిన వివరాలను ఏవో పృథ్వీ సాగర్ వివరించారు. మండలంలో 17800 ఎకరాలకు ఈక్రాప్ నమోదు చేయడం జరిగిందన్నారు.రబీ సీజన్ లో 3825 ఎకరాలకు ఈ పూర్తి చేశామని, అలాగే త్వరలోనే పప్పు శనగ పంటకు సంబంధించిన ఈ క్రాప్ నమోదు కూడా పూర్తి చేస్తామన్నారు.మండలంలో కంది కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వము మద్దతు ధరతో ఏర్పాటు చేసిందని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అయితే ముఖ్యంగా రైతులు పండించిన పంటలను కోతలు చేస్తుంటే, ఇంకా కొన్ని పంటలకు ఈ క్రాప్ నమోదు చేయకపోవడం ఏమిటని టిడిపి నాయకులు మల్లికార్జున ఏవోను అడిగారు. తహసిల్దార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ మండలంలో గుండ్లపల్లి,ఆవులెన్న గ్రామాల్లో రైతుల యొక్క భూములను రీ సర్వే చేసి మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా రాజముద్ర కలిగిన రైతు పట్టాదార పాస్ పుస్తకాలను 90 శాతం పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే ముఖ్యంగా పట్టాదార్ పాస్ పుస్తకం కలిగిన భూ యజమాని చనిపోతే కుటుంబంలోని మరొక వ్యక్తికి పట్టాదార్ పాస్ పుస్తకం అందజేసే జీవోను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. పంచాయతీరాజ్ ఏఈ పరుశురాం మాట్లాడుతూ మండలంలో నాలుగు గ్రామాల్లో హెల్త్ సెంటర్లను నిర్మించడానికి నిధులు మంజూరు అయ్యాయని అందులో నరసాపురం 42 లక్షలు, తగ్గుపర్తి 11 లక్షలు, యర్రగుడి 22 లక్షలు, హనిమిరెడ్డిపల్లి 16 లక్షలు నిధులు మంజూరయ్యాయన్నారు. అలాగే మండలంలో మూడు లక్షల రూపాయల నిధులతో 14 టాయిలెట్ల నిర్మాణానికి కూడా నిధులు మంజూరు అయ్యాయన్నారు. గతంలో అంగన్వాడి భవన నిర్మాణాలకు అవసరమైనటువంటి వస్తు సామాగ్రి దుర్వినియోగం అయిందని, అవి ఎక్కడ ఉన్నాయో వాటిని త్వరగా రికవరీ చేయాలని అలాగే మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో అంగన్వాడి భవనాలకు సొంత భవన నిర్మాణాలకు నిధుల తెచ్చేందుకు కృషి చేస్తామని నాయకులు మల్లికార్జున పెద్ద తి ప్పయ్య పేర్కొన్నారు. అలాగే మండలంలో గత ప్రభుత్వ హయాంలో స్వయం సహాయక సభ్యులకు స్త్రీనిధి రుణాలు అందించి రికవరీ రాకపోవడంతో బెళుగుప్ప మండలానికి స్త్రీనిధి రుణాల కేటాయించడం నిలిపివేశారన్నారని, ప్రస్తుతం 36 లక్షల రూపాయల స్త్రీనిధి రుణాలను రికవరీ చేయడంతో మరల మహిళా సంఘం సభ్యులకు స్త్రీనిధి రుణాలను తీసుకునే విధంగా ప్రభుత్వం ఆదేశించిందని ఏపీఎం సురేఖ పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు కేవలం ఐదు సంవత్సరాలు మాత్రమే ప్రజలకు సేవ చేస్తే, అధికారులు 40 ఏళ్ళు ప్రజలకు సేవ చేసే భాగ్యం కలుగుతుందని దానిని సద్వినియోగం చేసుకొని ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆవులెన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి పేర్కొన్నారు. సచివాలయాలలో ఫైబర్ నెట్ సౌకర్యం లేకపోవడంతో సాంకేతిక కారణాల వలన పనులు ఆలస్యం అవుతున్నాయని పలువురు సచివాలయ సిబ్బంది అధికారులు నాయకుల దృష్టికి తీసుకుని వచ్చారు. ముఖ్యంగా సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని, సమయపాలన పాటించాలని, ఏదైనా కార్యాలయంలో కానీ, ఇతర అధికారుల నుంచి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని వస్తే మంత్రి కేశవ్ దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించేందుకు ముందుంటామని టిడిపి జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య పేర్కొన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే అధికారుల సహకారం కూడా ముఖ్యమని, అన్ని రకాలుగా మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం హౌసింగ్, వైద్యం, ఉపాధి హామీ, తదితర విషయాలపై అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీపీ పెద్దన్న, తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో లక్ష్మినారాయణ, వైస్ ఎంపీపీ పుష్పావతి, టీడీపీ జిల్లా నాయకులు నరసాపురం ప్రసాద్, మల్లికార్జున,పెద్ద తిప్పయ్య, డిప్యూటీ ఎంపీడీవో ఏకాంబరేశ్వరయ్య, ఏవో కృష్ణా నాయక్, వివిధ శాఖల మండల అధికారులు, ఎంపీటీసీలు,సర్పంచ్‌లు పాల్గొన్నారు.


మండల సాధారణ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ అనిల్ కుమార్


మండల సాధారణ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున, జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య...


సావిత్రిబాయి పూలే ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు గ్రహీత ఉపాధ్యాయురాలు అరుణ బాయిని ఘనంగా సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి

# ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు గ్రహీత అరుణ బాయికి ఘన సన్మానం


**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 9 :**
బెళుగుప్ప మండలం పరిధిలోని కాలువపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఉపాధ్యాయురాలు పి. అరుణబాయి దక్షిణ భారత సావిత్రిబాయి పూలే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకోవడంతో శుక్రవారం ఆమెకు పాఠశాలలో ఘన సన్మానం చేశారు. ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొని అవార్డు గ్రహీత ఉపాధ్యాయురాలు అరుణ భాయి కు శుభాకాంక్షలు తెలిపారు. విద్యా రంగంలో ఆమె అందించిన సేవలు, విద్యార్థుల అభివృద్ధికి చేసిన కృషి, క్రమశిక్షణతో కూడిన బోధనా విధానం ప్రశంసనీయమని పలువురు వక్తలు కొనియాడారు. సావిత్రిబాయి పూలే ఆశయాలను ఆచరణలో పెట్టుతూ సమానత్వం, సేవాభావంతో విద్యను అందిస్తున్న ఆమె సేవలు పాఠశాలకు మాత్రమే కాకుండా సమాజానికి గర్వకారణంగా నిలిచాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పుష్పగుచ్ఛాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి,ఉపాధ్యాయ బృందం ఆమెకు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.


లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్ సోదరులు టీడీపీ జిల్లా నేత పయ్యావుల శ్రీనివాసులు

# ప్రజలకు కష్టమొచ్చినప్పుడు పెద్ద కొడుకులా అండగా ఉంటాం

***32 మంది లబ్ధిదారులకు 18.61 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.. మంత్రి పయ్యావుల కేశవ్ సోదరులు, పయ్యావుల శ్రీనివాసులు..***

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 9 :**
ప్రజలకు కష్టం వచ్చినప్పుడు మీ కుటుంబానికి పెద్ద కొడుకులా అండగా ఉంటామని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని, ఆరోగ్య సమస్యల వల్ల ఎదుర్కొంటున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయము అందిస్తున్నామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోదరులు, టిడిపి జిల్లా నేత పయ్యావుల శ్రీనివాసులు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్ ) ద్వారా ఉరవకొండ నియోజకవర్గంలోని బెళుగుప్ప, ఉరవకొండ రూరల్, ఉరవకొండ టౌన్, విడపనకల్, కూడేరు, వజ్రకరూరు మండలాలకు చెందిన 32 మంది లబ్ధిదారులకు 18.61 లక్షల విలువైన చెక్కులను శుక్రవారం అనంతపురంలోని స్వగృహంలో పయ్యావుల శ్రీనివాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతో పాటు ఆయా గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్ సోదరులు టీడీపీ జిల్లా నేత పయ్యావుల శ్రీనివాసులు

## ఎమ్మిగనూరు జిల్లా కోసం 6వ రోజు రిలే నిరాహార దీక్ష

**ఎమ్మిగనూరు (తెలుగోడు), జనవరి 9 :**
ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ప్రధాన కూడలిలో ఎమ్మిగనూరు జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో 6వ రోజు నిరాహార దీక్షలు కొనసాగాయి. ఈ దీక్షలకు మద్దతుగా నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు దీక్షలో పాల్గొన్నారు. ఈ దీక్షకు ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు గుండుపోగుల నేపాల్ మరియు శాంతిరాజు, ఏఐఎస్ఎఫ్ నాయకులు రంగస్వామి మద్దతు తెలియజేశారు. ఈ దీక్షను ఉద్దేశించి జేఏసీ నాయకులు సుమాల చార్లెస్, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షుడు పుట్టపాశం మారెప్ప మాట్లాడుతూ ఎమ్మిగనూరు, మంత్రాలయం, పత్తికొండ, ప్రజలు స్వచ్ఛందంగా ఎమ్మిగనూరు జిల్లా సాధనకు మద్దతు ఇవ్వాలని తెలియచేశాడు. యెమ్మిగనూరు జిల్లా కావాలి అనే డిమాండ్ ఎందుకు వచ్చింది అంటే గత కొన్ని రోజులుగా ఆదోని జిల్లా కోసం పోరాడిన ఆదోనిని కేవలం రెండు మండలాలు గా మాత్రమే విభజించడం జరిగింది. కాబట్టి ఆదోని జిల్లా చేయకపోయినా పర్వాలేదు కానీ ఎమ్మిగనూరు జిల్లా చేయాలని చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆలోచన చేసి ఎమ్మిగనూరు జిల్లా చేయాలని డిమాండ్ చేశారు.ఎందుకంటే మహా పుణ్యక్షేత్రమైనటువంటి మంత్రాలయం, ఎమ్మిగనూరుకి ప్రక్కలోనే ఉంది కాబట్టి వేగంగా అభివృద్ధి చెందే అవకాశాలు నిండుగా ఉన్నాయి. ఎమ్మిగనూరు, మంత్రాలయం, పత్తికొండ ప్రజల ఆకాంక్ష కోరిక మేరకు ఎమ్మిగనూరు జిల్లాకు ప్రజలందరూమీ సంపూర్ణమైన మద్దతు ఇవ్వాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజేష్ రంగయ్య చార్లెస్, రాజోలప్ప, చిన్ని ప్రసాద్, పార్లపల్లె లక్ష్మణ్ నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు పుట్టపాశం మారెప్ప, గోనెగండ్ల మండల అధ్యక్షులు రూబెన్ గారు, కల్లుకుంట నాయకులు ఆశీర్వాదం పాల్గొన్నారు.

# కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 9 :**
రైతులకు గిట్టుబాటు ధరతో కందులను కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి పృథ్వీ సాగర్, టిడిపి మండల కన్వీనర్ వెంకటాద్రిపల్లి సునీల్ పేర్కొన్నారు. శుక్రవారం బెళుగుప్ప మండలం పరిధిలోని వెంకటాద్రి పల్లి గ్రామం లో నాఫెడ్ వారి ఆధ్వర్యంలో కందులు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటుచేసారు. మండల తహసిల్దార్ అనిల్ కుమార్,మండల వ్యవసాయ అధికారి పృథ్వీ సాగర్, నాఫెడ్ సిబ్బంది, మండల కన్వీనర్ సునీల్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పృథ్వీ సాగర్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆధ్వర్యంలో నాఫెడ్ మరియు మార్క్ఫెడ్ వారి సహకారంతో రైతుల నుండి కనీస మద్దతు ధరపై కందులను రూ.8000కు కొనడం జరుగుతుందని తెలిపారు. మార్క్ఫెడ్ వారికి విక్రయించడం కొరకు రైతులు ఖచ్చితంగా వారి గ్రామానికి సంబంధించిన రైతు సేవా కేంద్రాల నందు పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. నాఫెడ్ వారికైతే కందులు కొనుగోలు కేంద్రం నందు పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. మార్క్ఫెడ్ ద్వారా అయితే ఎకరానికి గరిష్టంగా 4 క్వింటాళ్లు మరియు నాఫెడ్ ద్వారా అయితే ఎకరానికి గరిష్టంగా 5 క్వింటాలను కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. మండల కన్వీనర్ సునీల్ మాట్లాడుతూ రైతుల సంక్షమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే కందులకు మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, మండల వ్యవసాయ అధికారి పృథ్వీ సాగర్,శీర్పీ గ్రామ సర్పంచ్ భూపతి, వీఆర్వో ఈశ్వర్ రెడ్డి, నాయకులు సునీల్ ,మురళి, జయరాములు, ఎర్రిస్వామి, రైతులు పాల్గొన్నారు.


కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసిల్దార్ అనిల్ కుమార్, టిడిపి మండల కన్వీనర్ సునీల్, ఏవో పృథ్వీ సాగర్


వెంకటాద్రి పల్లిలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

# నాటుసారా తయారీ వృత్తికి దూరంగా ఉండాలి

## ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ జిల్లా అసిస్టెంట్ సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి ..

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 9 :**
నాటుసారా తయారీ వృత్తికి దూరంగా ఉండాలని ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ జిల్లా అసిస్టెంట్ సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, కోసిగి ఎక్సైజ్ సీఐ భార్గవ్ రెడ్డి హితవు పలికారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మరియు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నవోదయం 2.0 లో భాగంగా పెద్దకడబూరు గ్రామంలోని వెలుగు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి ఆదేశాల మేరకు నాటుసారా వృత్తిని మానిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కొరకు సెర్ప్ మరియు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ భాగస్వామ్యంతో లబ్ధిదారులకు రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటుసారా తయారీ వృత్తి నేరమని, దానికి దూరంగా ఉండాలని సూచించారు. దీని వల్ల కుటుంబానికి యజమాని దూరమై కుటుంబం ఆర్థికంగా దెబ్బతింటుందని తెలిపారు. పెద్దకడబూరు మండలాన్ని నాటుసారా రహిత మండలంగా తయారు చేయాలన్నారు. బ్యాంకు మంజూరు చేసిన రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. అనంతరం నాటుసారా తయారీ వృత్తి మానిన మేకడోణ గ్రామానికి చెందిన మాణిక్యమ్మకు లక్ష రూపాయలు, హనుమాపురం గ్రామానికి చెందిన రంగమ్మ, ఈరమ్మలకు 75 వేలు చొప్పున రుణాల చెక్కులను అందజేశారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మరికొంత మందికి నాటుసారా తయారీ వృత్తిని మానుకోవాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ గ్రామీణ బ్యాంకు మేనేజర్ నిరంజన్ రెడ్డి, వెలుగు ఏపీఎం శ్రీనివాసులు, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి


మాట్లాడుతున్న కోసిగి ఎక్సైజ్ సీఐ భార్గవ్ రెడ్డి


లబ్ధిదారులకు రుణాల చెక్కులను అందజేస్తున్న దృశ్యం

# అత్యుత్తమ పోలీస్ స్టేషన్‌గా పెద్దకడబూరు

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 9 :**
కర్నూలు జిల్లాలోని పెద్దకడబూరు పోలీసు స్టేషన్ రాష్ట్రంలోనే అత్యుత్తమ పోలీసు స్టేషన్‌గా ఎంపికైంది. కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఈ అవార్డును ప్రకటించింది. 2026 సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డును విజయవాడ మంగళగిరిలో ఏపీ హెడ్‌క్వార్టర్‌లో రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా చేతుల మీదుగా డీఐజీ ప్రవీణ్ కుమార్, జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్, డీఎస్పీ భార్గవి, కోసిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ బిఏ మంజునాథ్ , పెద్దకడబూరు ఎస్ఐ నిరంజన్ రెడ్డి అందుకున్నారు. డీజీపీ వీరిని ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం జిల్లా పోలీసు శాఖకు గర్వకారణమని కొనియాడారు. టెక్నాలజీని వినియోగించి లా అండ్ ఆర్డర్‌ను పకడ్బందీగా నిర్వహించాలని డీజీపీ సూచించారు. డీఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ నేరాల అదుపు, నేర నియంత్రణ, సీసీ కెమెరాలు, త్వరితగతిన కేసుల దర్యాప్తు మొదలైన వాటి వల్ల ఈ అవార్డుకు పెద్దకడుబూరు పోలీసు స్టేషన్‌కు ఎంపికైందన్నారు. పెద్దకడుబూరు పోలీసులు నేర నియంత్రణ, కేసుల దర్యాప్తు, పరిష్కారం, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి చర్యల్లో చురుగ్గా పని చేశారన్నారు. ఈ కారణంగా అవార్డు దక్కిందని తెలిపారు. దేశంలో పది పోలీసు స్టేషన్‌లు ఈ అవార్డులకు ఎంపిక కాగా, రాష్ట్రం నుంచి పెద్దకడుబూరు పోలీసు స్టేషన్ కు ఆ ఘనత దక్కిందని, కేంద్రం హెూం శాఖ అవార్డుకు పెద్దకడుబూరు పోలీసు స్టేషన్ ఎంపిక కావటం గర్వంగా ఉందని పేర్కొన్నారు. సమష్టి కృషితోనే సాధ్యమైందని తెలిపారు. డీఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ ఎస్పీ విక్రాంత్ పాటిల్ డీఎస్పీ, సీఐ, ఎస్ఐలకు పోలీసు ఉన్నతాధికారులు అభినందనలు తెలిపారు.


అత్యుత్తమ పోలీసు స్టేషన్ అవార్డును అందుకుంటున్న దృశ్యం


పెద్దకడబూరు ఎస్ఐ నిరంజన్ రెడ్డిని అభినందిస్తున్న డీజీపీ


డీజీపీ నుంచి ప్రత్యేక అభినందనలు అందుకుంటున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్, డీఎస్పీ భార్గవి, కోసిగి సీఐ మంజునాథ్



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిఐ రాజ్ కుమార్, ఎస్ ఐ శోభారాణి

## సైబర్, మహిళలపై నేరాలు, ఫోక్సోచట్టంపై అవగాహన

### మడకశిర రూరల్ సిఐ రాజ్‌కుమార్..

**అగళి (తెలుగోడు), జనవరి 9 :**
జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని మధూడి తదితర గ్రామాలలో మడకశిర రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై శోభారాణి పోలీస్ సిబ్బంది శక్తి టీమ్ సంయుక్తంగా సైబర్ నేరాలు,మహిళలపై నేరాలు,పోక్సోచట్టం, మట్కా,జూదం,గంజాయి,అక్రమమద్యం,ఇసుక అక్రమ రవాణా, అసాంఘిక కార్యక్రమాలు,బాల్య వివాహాలు,తదితర సంబంధిత అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. దౌర్జన్యాలు, చోరీలు,రౌడీయిజం,ఫ్యాక్షన్ గొడవలు,కట్టడికి పోలీసులకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సైబర్ నేరాల వల్ల జరుగుతున్న మోసాలు, వాటి నుండి ప్రజలు ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. అలాగే శక్తియాప్ ఉపయోగాలు, మహిళలు,చిన్నారుల భద్రతకు సంబంధించిన చట్టాలు,పోక్సోచట్టం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. గ్రామాల్లోని దేవాలయాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఏదైనా అనుమానాస్పద ఘటనలు జరిగినట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిఐ రాజ్ కుమార్, ఎస్ ఐ శోభారాణి

## ఎస్ఐ గౌతమిని కలిసిన జనసేన నాయకులు

**రొళ్ల (తెలుగోడు), జనవరి 9 :**
స్థానిక పోలీస్ స్టేషన్ లో ఇటీవల కొత్తగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్ ఐ గౌతమిని జనసేన పార్టీ నాయకులు శుక్రవారం పోలీస్ స్టేషన్లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త టి రంగస్వామి, మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, రొళ్ళ మండల జనసేన ఉపాధ్యక్షులు గోపి, రమేష్, బిజి హళ్ళి ఫీల్డ్ అసిస్టెంట్ ఉదయ్ అందరూ కలిసి ఎస్ ఐ గౌతమికి పూలమాలలు వేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.



ఎస్ఐ గౌతమిని సన్మానించిన జనసేన నాయకులు

## ఒంగోలు జాతి ఎడ్లు, పాడితో ప్రత్యేక అనుబంధం

### ఎమ్మెల్యే పరిటాల సునీత..

**రామగిరి (తెలుగోడు), జనవరి 9 :**
ఒంగోలు జాతి ఎడ్లు, పాడితో తమ కుటుంబానికి ప్రత్యేకమైన అనుబంధం ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం సమీపంలోని ఆకుతోటపల్లి వద్ద పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో 3రోజులుగా సాగుతున్న మేలు జాతి లేగ దూడల ప్రదర్శన, జిల్లాస్థాయి పాల దిగుబడి పోటీలను ఆమె అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మనారాయణతో కలసి వీక్షంచారు. ముందుగా ఎమ్మెల్యే సునీతకు, అంబికా లక్ష్మనారాయణ గారికి స్థానికులు, అధికారులు ఘన స్వాగతం పలికారు.

## ఆరోగ్య భవిష్యత్తుకు తొలి అడుగు బాలామృతం పంపిణీ

### కొత్తపేట అంగన్వాడీలో పోషణ పండుగ.. బాలామృతంతో బాల్యానికి బలం.. పోషకాహారమే పిల్లల సంపద.. బాలింతలు, గర్భిణీలకు పోషణ భరోసా .. జనసేన 36వ వార్డు ఇంచార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి..

**ముదిగుబ్బ, ధర్మవరం (తెలుగోడు), జనవరి 9 :**
ధర్మవరం పట్టణంలోని 36వ వార్డు కొత్తపేటలోని అంగన్వాడీ కేంద్రం శుక్రవారం సందడిగా మారింది. చిన్నారుల ఆరోగ్యం, గర్భిణీలు, బాలింతల పోషణే లక్ష్యంగా బాలామృతం కిట్ల పంపిణీ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ 36వ వార్డు ఇంచార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గర్భిణీ మహిళలు, బాలింతలకు కంది బ్యాళ్లు, ఖర్జూరం, బాలామృతం, గుడ్లు, నూనె, పాలు వంటి పోషకాహారంతో కూడిన కిట్లను అందజేశారు. చిన్నారుల ఆరోగ్య భవిష్యత్తుపై ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధకు ఇది నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు 36వ వార్డు



బాలామృతం అందజేస్తున్న జనసేన నేత కోటిరెడ్డి రాజారెడ్డి



బాలామృతం అందజేస్తున్న జనసేన నేత కోటిరెడ్డి రాజారెడ్డి

కొత్తపేటలో ఈ బాలామృతం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. చిన్నారుల్లో బలహీనత, రక్తహీనత, పోషకాహార లోపాలను నివారించేందుకు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలామృతాన్ని ఉచితంగా అందిస్తోందన్నారు. ఏడు నెలల వయసు నుంచి మూడేళ్ల లోపు పిల్లలకు ప్రతి నెలా 2.5 కిలోల బాలామృతం ప్యాకెట్ అందిస్తున్నట్లు చెప్పారు. అయితే, బాలామృతం ప్రాధాన్యతపై అవగాహన లేక కొందరు తల్లిదండ్రులు పిల్లలకు తినిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో బాలామృతాన్ని వృధా వేస్తున్నారన్న ఆరోపణలు వినిపించడం బాధాకరమన్నారు.
పిల్లల శారీరక--మానసిక అభివృద్ధికి ఎంతో మేలు చేసే బాలామృతాన్ని ప్రతిరోజూ తప్పనిసరిగా పిల్లలకు ఇవ్వాలని శిశు సంక్షమ శాఖ అధికారులు, వైద్యులు సూచిస్తున్నారని గుర్తుచేశారు. అలాగే బలహీనంగా ఉన్న పిల్లల కోసం గత ఏడాది కాలంగా అంగన్వాడీ కేంద్రాల్లో బాలామృతం ప్లస్ను కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో పోషకాల శాతం మరింత ఎక్కువగా ఉండి, పిల్లల బలవర్ధనకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, జనసేన పార్టీ కార్యకర్తలు రవి, సీనా, కళ్యాణి, దాసరి అంజి, వల్లెపు అంజి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

## వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భవతులకు భోజనం

### జనసేన మండల అధ్యక్షుడు భాను ప్రకాష్, నవీన్..

**అగళి (తెలుగోడు), జనవరి 9 :**
స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతినెల తొమ్మిదిన ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభినయ్ కార్యక్రమంలో భాగంగా వైద్యపరీక్షలు నిమిత్తం గర్భవతులు వస్తారని తెలుసుకున్న మండల జనసేన పార్టీ అధ్యక్షుడు భాను ప్రకాష్, నవీన్, శుక్రవారం గర్భవతులకు వైద్య సిబ్బందికి ఒక పూట భోజనాల సౌకర్యాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెలా గర్భవతులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యపరీక్షలు నిమిత్తం వస్తారని వారు పరీక్షలు చేయించుకొని ఇంటికి



హాస్పిటల్ సిబ్బందికి, వైద్యం పరీక్షల కోసం వచ్చిన గర్భవతులకు భోజనాలు వడ్డిస్తున్న దృశ్యం



హాస్పిటల్ సిబ్బందికి, వైద్యం పరీక్షల కోసం వచ్చిన గర్భవతులకు భోజనాలు వడ్డిస్తున్న దృశ్యం

వెళ్లేసరికి ఆలస్యం అవుతుందని దీంతో తనవంతుగా గర్భవతులకు భోజనాలు ఏర్పాటు చేసినట్లు ఇరువురు తెలిపారు. శుక్ర వారం గర్భవతులు పరీక్షలు చేయించుకునేందుకు వచ్చిన వారందరికీ భోజనాలు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా గర్భవతులు మాట్లాడుతూ గత నెలలో కూడా 9వ తేదీన ఇలాగే భోజనాలు ఏర్పాటు చేశారని ఈ నెలలో వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన మాకు భోజనాలు ఏర్పాటు చేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ చిదానంద, సూపర్వైజర్ జయమ్మ, హాస్పిటల్ సిబ్బంది గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

## కొబ్బరి చెట్టు పైనుంచి పడి యువకునికి తీవ్రగాయాలు

**రొళ్ల (తెలుగోడు), జనవరి 9 :**
మండల పరిధిలోని గుడ్డగురికి గ్రామానికి చెందిన ఈరన్న కుమారుడు భాస్కర్ కొబ్బరి చెట్టు నుంచి కింద పడి సంఘటన లో అతనికి వెన్నుముక, ఎడమ కాలు బలమైన గాయాలు కావడం తో వెంటనే స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రి కి తరలించి ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స లకోసం హిందూపురం ఆసుపత్రి కి 108 ద్వారా తరలించారు. భాస్కర్ కొబ్బరి బొండాలు తాగడానికి కొబ్బరికాయలు పెరకడానికి చెట్టు ఎక్కాడని ఆకస్మాత్తుగా కాలు జారీ కింద పడడం తో ఈసంఘటన చోటుచేసుకొందని కుటుంబీకులు తెలిపారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భాస్కర్



బాధ్యతలు స్వీకరించిన అమరాపురం ఎస్సై. వలీబాష

## అమరాపురం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వలీ బాష

**అమరాపురం (తెలుగోడు), జనవరి 9 :**
అమరాపురం ఎస్సైగా ఎన్. పీ. కుంట నుండి బదిలీపై వచ్చిన ఎస్.కె .వలీబాష శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ముఖ్యంగా మండలంలో మట్కాపేకాట, గ్యాంబ్లింగ్, గంజాయి మరియు పాఠశాల, కళాశాలల వద్ద బాలికలకు భద్రత కల్పించడంతోపాటు ఈ చీటింగ్ వంటి అసాంఘిక కరకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు తమ సమస్యలపై నేరుగా వచ్చి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయొచ్చని ఆయన తెలియజేశారు. బాధితులకు న్యాయం చేయడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేశారు. ముఖ్యంగా 24 గంటలు ప్రజల కోసం అందుబాటులో ఉండి పోలీస్ సేవలను అందిస్తామన్నారు. గ్రామస్థాయిలో ఉండే అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు తమకు సమాచారం అందిస్తే నిర్మూలనకు కృషి చేస్తామన్నారు.



ఎస్ఐ గౌతమిని సన్మానించిన టిడిపి నాయకులు సురేష్

## ఎస్ఐ గౌతమిని సన్మానించిన టిడిపి నాయకులు

**రొళ్ల (తెలుగోడు), జనవరి 9 :**
స్థానిక పోలీస్ స్టేషన్ లో ఇటీవల కొత్తగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్ ఐ గౌతమిని రత్నగిరి గొల్లహట్టి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు సురేష్ శుక్రవారం పోలీస్ స్టేషన్లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎస్ ఐ గౌతమికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

## తన వ్యవసాయక్షత్రం నుంచి కందిని మార్కెట్‌కు తరలించిన ఎమ్మెల్యే

**రామగిరి (తెలుగోడు), జనవరి 9 :**
ఎమ్మెల్యే సునీత రామగిరి మండలం వెంకటాపురంలోని తన సొంత వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు. అక్కడ కందిపంటను కోసి మార్కెట్ కు తరలించేందుకు సిద్ధంగా ఉంచగా పూజలు నిర్వహించి మార్కెట్ కు తరలించారు. కందిపంటలో ఈసారి ఆశించిన మేర దిగుబడులు వచ్చాయని తెలిపారు.

## కౌతాళంలో మిన్నంటిన వివేకానంద జయంతి వేడుకలు

### ఏబీవీపీ ఆధ్వర్యంలో యువగర్జన..

**కౌతాళం (తెలుగోడు), జనవరి 9 :**
కౌతాళం మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు అంబరాన్నంటాయి. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పిలుపు మేరకు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా బాలికల హాస్టల్, జేకేఎల్ఎస్ , జడ్పీకే ఉన్నత పాఠశాలల్లో వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంత్రాలయం బాగ్ కన్వీనర్ శివాజీ, మండల కన్వీనర్ ఎంకన్న మాట్లాడుతూ.. నేటి యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని దేశ నిర్మాణం కోసం నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు రాజకుమార్, వీరేష్, రంగస్వామి , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించిన దృశ్యం



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించిన దృశ్యం






అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించిన దృశ్యం

## శబరిమలైకు తరలివెళ్లిన అయ్యప్ప స్వామి భక్తులు

**అమరాపురం (తెలుగోడు), జనవరి 9 :**
మండల పరిధిలో వలస పంచాయితీ విరప సముద్రం గ్రామంలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయములో వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి కి అభిషేకం, వివిధ రకాల పూజలు, శ్రీ అయ్యప్ప స్వామికి పూలతో అలంకరణ, గురు స్వాములు నిర్వహించారు. మాల ధరించిన భక్తులు శుక్రవారం ఇరుముడి కార్యక్రమం ముగించుకొని శబరిమలై లో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దర్శనానికి వివిధ వాహనాలలో స్వామియే శరణమయ్యప్ప పాటలు పాడుతూ తరలి వెళ్లారు, ఉదయము నుండి గురు స్వాములు దార మాదప్ప స్వామి,, వెంకటేష్ స్వామి, హనుమంతరాయ స్వామి రమేష్ స్వామి పెమ్మనహళ్లి నాగరాజు, మద్దప్ప నాగరాజు స్వామి, రమేష్ స్వామి,, డ్రైవర్ నాగరాజు స్వామి,, మోహన్ స్వామి, త్రిలోక్ స్వామి రామాంజి స్వామి మాల ధరించిన స్వాములకు కొబ్బరి, నూనె, బియ్యము తదితర వాటిని వేసి ఇరుముడిని కట్టారు. బంధువులు, స్నేహితులు, భక్తులు, ప్రజలు, ఇరుముడి కట్టుకున్న అయ్యప్ప స్వాములకు కానుకలు అందజేశారు. . శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో.. ఈ పూజా కార్యక్రమంలో మాల ధరించిన అయ్యప్ప స్వాములను చూడడానికి వలస, విరప సముద్రం చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు తరలివచ్చారు. మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు మంగళహారతి,తీర్థప్రసాదాలు అందజేశారు. అన్నదానం నిర్వహించారు.



శ్రీ అయ్యప్ప స్వామికి పూలతో అలంకరణ



అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహిస్తున్న గురుస్వాములు వెంకటేశ్వర స్వామి, దార మాదప్ప, హనుమంతరాయ స్వామి





అయ్యప్ప స్వాములకు ఇరుముడి కడుతున్న గురుస్వాములు .వాహనాలలో బయలుదేరుతున్న అయ్యప్పలు

# జన నాయగన్ సినిమాకు ఊరట



సెన్సార్ సర్టిఫజకెట్ ఇవ్వాలని మద్రాస్ హైకోర్టు ఆదేశం

విజయ్ కథానాయకుడిగా నటించిన 'జన నాయగన్' సినిమాకు ఊరట లభించింది. ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు మద్రాసు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు శుక్రవారం తీర్పు వెలువరించింది. గత డిసెంబరులో సెన్సార్ కోసం జన నాయగన్ సినిమాను పంపగా అభ్యంతరకర మైన సన్నివేశాలు తొలగించాలని, కొన్ని సంభాషణలు మ్యూట్ చేయాలని సూచించినట్లు సమాచారం. ఆ మేరకు మార్పులు చేసిన నిర్మాణ సంస్థ మళ్లీ సెన్సార్‌కు పంపగా బోర్డు నుంచి స్పందన రాలేదు. ఈ నేపథ్యంలో కేవీఎన్ ప్రొడక్షన్ తరఫున మద్రాసు హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలైంది. తొలుత యూ/ఏ సర్టిఫికేషన్‌కు సిఫార్సు చేసిన సెన్సార్ బోర్డు.. ఆ తర్వాత సినిమాను రివ్యూ కమిటీకి పంపిందని నిర్మాణ సంస్థ కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై వాదనలు విన్న హైకోర్టు బుధవారం తీర్పును రిజర్వ్ చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో జనవరి 9న విడుదల కావాల్సిన ఈ సినిమా వాయిదా పడింది. తాజాగా ఈ అంశంపై హైకోర్టు సింగిల్ జడ్జి శుక్రవారం తీర్పు వెలువరించారు. సినిమాకు సర్టిఫికెట్ ఇచ్చిన తర్వాత మళ్లీ రివ్యూ కమిటీకి పంపాల్సిన అవసరం ఏంటని న్యాయమూర్తి ప్రశ్నించారు. ముందుగా ఇస్తామన్న యూ/ఏ సర్టిఫికెట్ తక్షణమే ఇవ్వాలంటూ ఆదేశాలు జారీ చేశారు. కాగా.. సింగిల్ జడ్జి తీర్పుపై సెన్సార్ బోర్డు అప్పీల్ చేసింది. మద్రాసు హైకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం ముందు అత్యవసర విచారణ కోసం రిట్ పిటిషన్ దాఖలు చేసింది. అయితే, తాజా తీర్పుతో 'జననాయగన్' విడుదలకు లైన్ క్లియర్ అయ్యింది. ఈ క్రమంలోనే సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోన్నట్లు సమాచారం.



యాక్షన్ మోడల్‌లో సమంత సూపర్బ్


చూస్తా ఉండండి.. మా ఇంటి బంగారం మీ అందరితో కలిసిపోతుంది..' అంటూనే ఫుల్ యాక్షన్ మోడ్‌లో అదరగొడుతున్నారు సమంత. ఆమె ప్రధానపాత్రలో నందిని రెడ్డి తెరకెక్కిస్తోన్న చిత్రం 'మా ఇంటి బంగారం'. తాజాగా ఈ సినిమా టీజర్ ట్రైలర్‌ను విడుదల చేశారు. సమంత అమాయకంగా కనిపిస్తూనే యాక్షన్ సన్నివేశాల్లో తనదైన శైలిలో నటించారు. 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో రూపొందుతున్నట్లు ఈ వీడియో ఆధారంగా తెలుస్తోంది. ఇందులో సమంతతో పాటు బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కీలకపాత్రలో నటిస్తున్నారు.

# పర్వాలేదనిపించుకున్న రాజా సాహెబ్




బాహుబలి తర్వాత లార్జర్ దేన్ లైఫ్ తరహా సినిమాలతోనే ప్రయాణం చేస్తున్నారు ప్రభాస్. ఫ్యాన్స్ ఆయనను వింటేజ్ డార్లింగ్ లుక్ లో చూసి చాలా కాలమైయింది. ఆ లోటుని భర్తీ చేసే సినిమా 'రాజాసాబ్' అని స్వయంగా డైరెక్టర్ మారుతి చెప్పడం, కెరీర్ లో తొలిసారి ప్రభాస్ ఒక హారర్ ఫాంటసీ స్జబెక్ట్ ని ఎంచుకోవడం, ప్రచార చిత్రాలు ఆసక్తిని రేపడం, సంక్రాంతి రేసులో తొలి సినిమాగా రావడంతో మంచి హైప్, అంచనాలు ఏర్పడాయి. రాజు అలియాస్ రాజాసాబ్ (ప్రభాస్)కు అమ్మానాన్న అన్నీ నాయనమ్మ గంగాదేవి(జరీనా వహాబ్)నే. గంగాదేవికి ఆల్జీమర్స్. ప్రతి విషయాన్ని మర్చిపోతుంటుంది. కాకపోతే ఎప్పుడో తనని విడిచిపెట్టి వెళ్ళిపోయిన భర్త కనకరాజు (సంజయ్‌దత్)ని మాత్రం గుర్తుపెట్టుకుంటుంది. తాత కనకారాజు కోసం వెదుకుతున్న రాజుకు కొన్ని సంచలన నిజాలు తెలుస్తాయి. నర్సాపూర్ అడవిలోని ఓ రాజమహల్ వున్నాడనే సంగతి తెలుసుకుంటాడు. ఆ రాజమహల్ అడుగుపెట్టిన రాజుకి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి ? కనకరాజు గురించి ఎలాంటి నిజాలు తెలుసుకున్నాడు? అసలు గంగాదేవి గతం ఏమిటి? కనకరాజు గంగాదేవిని ఎందుకు వదిలివెళ్ళిపోయాడు? తన లక్ష్యం ఏమిటి? నాయనమ్మ కోసం రాజు ఎలాంటి పోరాటం చేశాడనేది మిగతా కథ. నాయనమ్మకి జరిగిన అన్యాయానికి ప్రతీకారం తీర్చుకున్న మనవడి కథ ఇది. ఒక హారర్ ఫాంటసీ సరిపడే ముడిసరకు ఈ కథలో పుష్కలంగా వుంది. హిప్నాటిజంతో పాటు తాంత్రిక విద్యలు తెలిసిన విలన్ ని తన మనోబలంతో హీరో ఎలా జయించాడనే పాయింట్ బలమైనదే. కాకపోతే ఇందులో సంఘర్షణ, సన్నివేశాలు, కథనం అల్లిన తీరు ఇంకా ప్రభావవంతంగా ఉండాల్సింది. సత్య పాత్ర రాజ్ మహాల్ ప్రవేశం, అక్కడ జరిగిరే సన్నివేశాలు థ్రిల్లింగ్ ఫీలింగ్ కలిగిస్తూ సినిమా కథ మొదలౌతుంది. ఈ సీక్వెన్స్ రాజాసాబ్ పై అంచనాలు పెంచుతుంది. రాజు పాత్రలో ప్రభాస్ ఎంట్రీ ఆ తర్వాత వచ్చే పాట వింటేజ్ డార్లింగ్ ని గుర్తు చేస్తుంది. తర్వాత తాతని వెదికే క్రమంలో వచ్చే సన్నివేశాలు సాదాసీదాగా సాగుతాయి. హీరోయిన్స్ ట్రాక్స్ సరిగ్గా వర్క్ అవుట్ కాలేదు. రాజు పాత్ర మహాల్ లోకి ఎంట్రీ ఇస్తేనే అసలు కథ మొదలౌతుంది. కాకపోతే ఆ ఘట్టానికి రావడానికి ఇంటర్వెల్ వరకూ ఎదురుచూసేలా చేశారు. దీంతో అప్పటివరకూ సాగదీసిన ఫీలింగ్ కలుగుతుంది.కనకరాజు పాత్రలో సంజయ్ దత్ చేసే హిప్నటిజం ఆడియన్స్ కి ఇంకా బలంగా రిజిస్టర్ చేయాల్సింది. బోమన్ ఇరానీ పాత్ర వచ్చే వరకూ చాలా విషయాలు కన్ఫ్యూజన్ లోనే వుంటాయి. అలాగే ఆ మహల్ ప్రవేశించిన పాత్రలు పెద్ద సవాళ్లు ఎదురుకావు. కామెడీ కూడా సరిగ్గా వర్క్ అవుట్ కాలేదు. దీంతో ఆడియన్స్ కి జరుగుతున్న సంఘటనలపై ఆసక్తి తగ్గుతుంది. కాకపోతే ప్రీక్లైమాక్స్ క్లైమాక్స్ సినిమాకి ఆయువు పట్టుగా నిలిచాయి. ఆ సన్నివేశాలు ఉత్కంఠభరితంగా తీర్చిదిద్దారు. ప్రభాస్ మళ్ళీ వింటేజ్ లుక్ లో చూడటం ఆయన ఫ్యాన్స్ ని ఖుషి చేస్తుంది. చాలా కాలం తర్వాత ఫన్ బాడీ లాంగ్వేజ్, ÷ట్స్, డ్యాన్సులు.. ఇలా కలర్ ఫుల్ అవతార్ లో కనిపించారు. సంజయ్ దత్ పర్సనాలిటీ ఆ క్యారెక్టర్ కి ప్లస్ అయ్యింది. కాకపోతే ఆ పాత్రని ఇంకా బలంగా రాయాల్సింది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ తెరపై అందంగా కనిపించారు. అయితే ఆ పాత్రలు కథలో మిళితం కాలేదు. జరీనా వాహెబ్ తన అనుభవం చూపించారు. వీటీవీ గణెళిష్, సప్తగిరి, ప్రభాస్ శ్రీను, సత్య.. అక్కడక్కడ నవ్వించారు.


# ఆస్కార్ రేసులో ఇండియన్ ఫిలిమ్స్



ఆస్కార్ రేసులో ఇండియన్ ఫిలిమ్స్ ముందున్న కాంతారా, మహావతార్ నరసింహ సినీ ఇండస్ట్రీలో ప్రతిష్టాత్మకంగా భావించే 98వ ఆస్కార్ అవార్డుల సందడి మొదలైంది. అంతర్జాతీయ వేదికపై అప్పుడే మొదలైంది. తాజాగా అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ విడుదల చేసిన 'రిమైండర్ లిస్ట్'లో భారత్ నుండి ఏకంగా నాలుగు చిత్రాలు చోటు దక్కించుకుని సంచలనం సృష్టించాయి.

మొత్తం 201 చిత్రాలతో కూడిన ఈ జాబితాలో నిలిచిన సినిమాలు 'ఉత్తమ చిత్రం' కేటగిరీలో పోటీ పడేందుకు అర్హత సాధించాయి. ఇందులో రిషబ్ శెట్టి దర్శకత్వంలో వచ్చిన కన్నడ బ్లాక్ బస్టర్ 'కాంతార: ఎ లెజెండ్ చాప్టర్ 1' గ్లోబల్ స్థాయిలో తన పట్టు నిలుపుకోగా, అనుపమ్ ఖేర్ దర్శకత్వం వహించిన హిందీ చిత్రం 'తన్వి ది గ్రేట్' ఆస్కార్ రేసులో నిలిచి అందరినీ షాక్‌కి గురిచేసింది. ఇక వీటితో పాటు భారతీయ పురాణ నేపథ్యంలో వచ్చిన బహుభాషా యానిమేషన్ చిత్రం 'మహావతార్ నరసింహ', నూతన దర్శకుడు అభిషన్ జీవింత్ తెరకెక్కించిన తమిళ చిత్రం 'టూరిస్ట్ ఫ్యామిలీ' కూడా ఈ అర్హత జాబితాలో చోటు దక్కించుకున్నాయి. రాధికా ఆప్టే నటించిన 'సిస్టర్ మిడ్‌నైట్' సైతం ఈ పోటీలో ఉండటం విశేషం. మరోవైపు భారత్ నుంచి అధికారికంగా పంపబడిన నీరజ్ ఘైవాన్ చిత్రం 'హోమ్‌బౌండ్' ఇప్పటికే 'ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్' కేటగిరీలో టాప్-15 షార్ట్‌లిస్ట్‌లో నిలిచి భారీ ఆశలు రేకెత్తిస్తోంది.ఆస్కార్ నిబంధనల ప్రకారం.. ఈ చిత్రాలన్నీ 2025లో అమెరికాలోని ప్రధాన మెట్రోపాలిటన్ ఏరియాల్లో కనీసం ఏడు రోజులు థియేటర్లలో ప్రదర్శితమై ఉండటంతో పాటు ఆస్కార్ అకాడమీ సూచించిన 'ఇన్‌క్లూజన్ స్టాండర్డ్స్' ప్రమాణాలను విజయవంతంగా పూర్తిచేశాయి. అయితే ఈ జాబితాలో ఉన్నంత మాత్రాన నామినేషన్ దక్కినట్లు కాదని, అకాడమీ సభ్యుల రహస్య ఓటింగ్ పక్రియ తర్వాతే అసలు విజేతలు ఎవరో తెలుస్తుందని గుర్తుంచుకోవాలని సినీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు ఈ ఉత్కంఠకు తెరదించుతూ 2026 జనవరి 22న తుది నామినేషన్ల జాబితాను అకాడమీ ప్రకటించనుంది. ఇక ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు ఎంతగానో ఎదురుచూసే 98వ ఆస్కార్ అవార్డుల ప్రధానోత్సవ వేడుక మార్చి 15న లాస్ ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్లో వైభవంగా జరగనుంది.

# శివకార్తికేయన్ పరాశక్తి నేడు విడుదల




శివకార్తికేయన్ హీరోగా, సుధా కొంగర దర్శకత్వంలో రూపుదిద్దుకున్న భారీ బడ్జెట్ చిత్రం 'పరాశక్తి' ఎట్టకేలకు సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు తాజాగా సర్టిఫికేట్‌ను జారీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ సినిమా 1960ల నాటి హిందీ వ్యతిరేక ఉద్యమ నేపథ్యం ఉన్నందున, తొలుత సెన్సార్ బోర్డు 23 కట్స్ సూచించినప్పటికీ, రివైజింగ్ కమిటీ పరిశీలన తర్వాత కొన్ని మార్పులతో క్లియరెన్స్ లభించింది. సుమారు 162 నిమిషాల నిడివి ఉన్న ఈ పీరియాడిక్ పొలిటికల్ డ్రామాలో శివకార్తికేయన్ కాలేజీ విద్యార్థిగా కనిపించనున్నారు. ఈ సినిమా తమిళ వెర్షన్ సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అయితే తెలుగులో సంక్రాంతి సినిమాల రద్దీ మరియు థియేటర్ల లభ్యత తక్కువగా ఉన్న కారణంగా, తెలుగు వెర్షన్ విడుదలను జనవరి 23కి వాయిదా వేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. శ్రీలీల హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో జయం రవి, అథర్వ మురళి కీలక పాత్రలు పోషించారు. సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్‌కు ఇది 100వ సినిమా కావడం విశేషం.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.